# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం 20-02-2024 సంపుటి: 16 సంచిక: 335 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బాఫ్టా అవార్డుల్లో ఓపెన్‌హైమర్ రికార్డు

**'పూర్ థింగ్స్'కు ఐదు, 'ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్'కు మూడు అవార్డులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19: ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన బయోగ్రాఫికల్ మూవీ 'ఓపెన్‌హైమర్' మరోసారి రికార్డు సృష్టించింది. లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో 77వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డుల

మిగతా 2లో..

## మాజీ ఓఎస్డీ హరికృష్ణకు హైకోర్టులో ఊరట

**సస్పెండ్ చేసే అధికారం మంత్రికి లేదన్న హైకోర్టు**



హైదరాబాద్,ఫిబ్రవరి19: హైదరాబాద్‌లోని హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ హరికృష్ణకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల

మిగతా 2లో..






## రైతుసంఘాలకు కేంద్రం పలు ప్రతిపాదనలు

**త్వరలో నిర్ణయం తీసుకుంటామన్న రైతుసంఘాల నేతలు**

**రైతుసంఘాలతో నాలుగో దఫా కేంద్రం చర్చలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19: తమ డిమాండ్ల సాధనకై రైతులు.. ఢిల్లీ చలో పేరిట చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. రైతు సంఘాలతో కేంద్రం జరిపిన చర్చలు మూడుసార్లు విఫలమవ్వగా.. నాలుగో దఫా చర్చలో కేంద్రం రైతుసంఘాలకు కొన్ని ప్రతిపాదనలు పెట్టింది. ఆదివారం రాత్రి 8.15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ.. సోమవారం తెల్లవారుజామున 1 గంట వరకూ కొనసాగింది. ప్రభుత్వం తరపున వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్,

మిగతా 2లో..



## మూసీ క్లీనింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి

**మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి**

**అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన**

**హెచ్ఎండీఏ అధికారులతో సీఎం సమీక్ష**

హైదరాబాద్,ఫిబ్రవరి19: మూసీ నదీ పరివాహక అభివృద్ధిపై నానక్‌రామ్ గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ రివర్ బౌండరీస్ లొకేషన్ స్కెచ్ తో పాటు పలు వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా.. మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశం ఇచ్చారు. ఇందుకోసం ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం తెలిపారు. అధికారులకు పని విభజన చేసి.. మూసీ నదీ పరివాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రివ్యూ అనంతరం.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కూడా వెళ్లారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో భేటీ కానున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక, రాష్ట్రంలో కార్పొరేషన్ పదవుల భర్తీ, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై

మిగతా స్టేట్ రౌండప్ లో



## నేటి నుండి "సమతా కుంభ్-2024"

**సీఎం రేవంత్‌ను కలిసిన త్రిదండి చిన్నజీయర్ సమతా కుంభ్-2024కు ప్రత్యేక ఆహ్వానం**

హైదరాబాద్,ఫిబ్రవరి19: ముచ్చింతల్‌లోని రామానుజ విగ్రహం, సమతా స్ఫూర్తిని చాటుతున్న తీరును విశదీకరించారు. ఈ దివ్యభవ్య కార్యక్రమానికి తెలంగాణ సీఎం

మిగతా 2లో..






## తెలంగాణలో అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి

**రూ. 6 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రెన్యూ సిస్**

**సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్ల ఏర్పాటు**

**రాష్ట్ర ప్రభుత్వంతో కీలక ఒప్పందం**

హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ స్థాయి సంస్థ ముందుకొచ్చింది. రూ. 6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్లను నెలకొల్పడానికి దిగ్గజ సంస్థ రెన్యూ సిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం నాడు ఒప్పందం కుదుర్చుకుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని

మిగతా 2లో..

## గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల

**563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్**

హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు టీఎస్పీఎస్సీ పేర్కొంది. గతంలో 503 పోస్టులతో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ వెబ్‌నోట్ విడుదల చేసిన గంటల వ్యవధిలో కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. మే లేదా జూన్‌లో ప్రిలిమినరీ పరీక్ష.. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మెయిన్ పరీక్ష ని

మిగతా 2లో..

## పాపువా న్యూ గినియాలో రెండు తెగల మధ్య గొడవ

**53 మంది మృతి, పలువురికి గాయాలు**

పాపువా న్యూ గినియా,ఫిబ్రవరి19: పాపువా న్యూ గినియాలోని ఉత్తర హైలాండ్స్‌లో గిరిజనుల మధ్య జరిగిన పోరులో దాదాపు 53 మంది మరణించారని స్థానిక పోలీసులు తెలిపారు. అయితే, ఎంగా ప్రావిన్స్‌లో రెండు తెగల మధ్య జరిగిన ఆకస్మిక దాడిలో పురుషులు మరణించినట్లు ఆస్ట్రేలియన్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్ తెలిపింది. అయితే, పాపువా న్యూ గినియాలోని అన్ని హైలాండ్స్‌లో

మిగతా 2లో..

## మూడో సారి మోదీ మళ్ళీ ప్రధాని కాబోతున్నారు

**ఎన్నికల ముందే కాంగ్రెస్ కాడ ఎత్తేసింది**

**బీజేపీ ఎంపీ, డాక్టర్ లక్ష్మణ్ ఆశాభావం**



హైదరాబాద్,ఫిబ్రవరి19: ఎన్నికల ముందే కాంగ్రెస్ కాడ ఎత్తేసిందని, మూడో సారి మోదీ మళ్ళీ ప్రధాని కాబోతున్నారని బీజేపీ ఎంపీ డాక్టర్ %ఖ%.లక్ష్మణ్ అన్నారు. బీజేపీ కన్వెన్షన్ లో దేశ వ్యాప్తంగా ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ అగ్రనాయకత్వం దిశానిర్దేశం చేశారన్నారు. రానున్న వంద రోజుల్లో బీజేపీ కార్యాచరణను స్పష్టం చేశారన్నారు. బీజేపీ 370 స్థానాలు రానున్న ఎన్నికల్లో గెలవనుందన్నారు. ఎన్డీయే తో కలిపి

మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో సాయుధ బలగాల పెట్రోలింగ్..

**సీఏఎఫ్ కమాండర్‌ను పొట్టనపెట్టుకున్న మావోలు**

బిజాపూర్,ఫిబ్రవరి19: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిజాపూర్ జిల్లా ఏజెన్సీలో మావోయిస్టులు సాయుధ బలగాల కమాండర్ స్థాయి అధికారిని దారుణంగా చంపారు. అందిన సమాచారం మేరకు.. కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధిలోని దర్బా గ్రామంలో ఆదివారం జరిగే సంతకు ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాల 4వ బెటాలియన్ జవాన్లు పెట్రోలింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) 4వ బెటాలియన్ కమాండర్

మిగతా 2లో..

## బీఆర్ఎస్, బీజేపీ పొత్తుపై ఊహాగానాలు!!

**త్వరలో ఢిల్లీకి మాజీ సీఎం కేసీఆర్!**

**తాజా రాజకీయాలపై సర్వత్రా ఉత్కంట**

హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీజేపీ పొత్తుపై ఊహాగానాలు వస్తున్నాయి. ఢిల్లీలో కేసీఆర్ ఎవరెవరిని కలుస్తారన్న దానిపై ఉత్కంఠ నడుస్తోంది. తాజా రాజకీయాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే బయటికొస్తున్న



మిగతా 2లో..



## హస్తం వైపు మాజీ మంత్రుల చూపు?

**కాంగ్రెస్ లోకి మాజీ మంత్రులు ఈటల రాజేందర్, గంగుల కమలాకర్?**

వచ్చే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఉత్తర తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. బిజెపి కాంగ్రెస్కు చెందిన ఒకరు కొకరు హస్తం వైపుకు చూస్తున్నారు. రాష్ట్రంలో ఉత్తర తెలంగాణకు చెందిన ఉమ్మడి కరీంనగర్ కు చెందిన ఇద్దరు మాజీ మంత్రుల తీరు వచ్చే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాజకీయంగా హార్ట్ టాపిక్ గా మారింది. రెండు రోజుల క్రితం మాజీ మంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ కాంగ్రెస్ నాయకులైన మైనంపల్లి హనుమంతరావు తో చర్చిస్తున్నట్లు ఒక ఫోటో వైరల్ అయింది. కాగా అంతకంటే రెండు రోజుల క్రితమే మరో మాజీ మంత్రి టిఆర్ఎస్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సొంత బావ, అన్న మంత్రి పొన్నం ప్రభాకర్తో బీటీ కావడం రాజకీయంగా చర్చకు దారి తీసింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే వచ్చే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇద్దరు మాజీ మంత్రులు కాంగ్రెస్ గూటికి వెళుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది.

- ఇటీవల మైనంపల్లి హనుమంతరావుతో చర్చిస్తున్నట్లు ఈటల రాజేందర్ ఫోటోలు వైరల్
- మల్కాజ్గిరి ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు?
- మూడు రోజుల క్రితం మాజీ మంత్రి గంగుల కమలాకర్
- అన్నా భావాలు మంత్రి పొన్నం ప్రభాకర్‌తో భేటీ
- రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన మాజీ మంత్రుల తీరు

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్ బండెల రాజశేఖర్
ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 19

12 లో




## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి)

నిర్మల్ పట్టణంలోనీ నాయుడివాడ కాలనీలో కేంద్ర ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి . కేంద్ర ప్రభుత్వ ఎంపీ లాడ్స్ నిధులతో 8లక్షల రూ.ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సాదం స్వప్న అరవింద్, మున్సిపల్ కమిషనర్, తో పాటు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి క్షేత్రంలో భక్తుల రద్దీ



బాసర ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)

బాసర అమ్మవారి సన్నిధి లో రెండవ రోజు కొనసాగుతున్న భక్తుల రద్దీ... శుభ ముహూర్తాలు ఉండడం తో అమ్మవారి పాదాల వద్ద తమ చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు నిర్వహిస్తున్న భక్తులు..భక్తులతో నిండుగా



దర్శనమిస్తున్న క్యూలైన్‌లు...భక్తులకు ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో విజయ రామారావ్, డి శివరాజ్ ఎస్సై గణేష్...

## అదిలాబాదు నుండి ఆర్మూరు రైల్వే లైన్ పూర్తి చేయాలి



నిర్మల్ ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి )

ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు డాకూర్ తిరుపతి డివిజన్ కమిటీ సభ్యులు నాగెల్లి నర్సయ్య సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా కమిటీ సభ్యురాలు కే లక్ష్మి, సిపిఐఎం నిర్మల్ పట్టణ నాయకులు బరకుంట గంగారంలు పాల్గొన్నారు కేంద్ర ప్రభుత్వం అదిలాబాదు నుండి ఆర్మూరు రైల్వే నిర్మాణానికి సంబంధించి కాలయాపన చేస్తూ నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది .ఎన్నికలొచ్చిన టైం లో అదిలాబాద్ నుండి ఆర్మూరు రైల్వే లైను గుర్తుకు వస్తుంది. తర్వాత మరిచిపోతున్న పరిస్థితి ఉన్నది. వెంటనే రైల్వే లైన్ నిర్మాణానికి సరిపడే నిధులు కేటాయించి పనులు ప్రారంభించి అదిలాబాదు నుండి ఆర్మూర్ మీదుగా హైదరాబాద్ వెళ్లడానికి ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో ఏవో కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నిర్మల్ ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లా కేంద్రంలో బెస్తవార్ పేట్ లో గల జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ పథకం ( ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రీసింగ్ ఇండియా ( పీఎం - ఎస్ హెచ్ ఆర్ ఐ ) (40.50 లక్షల) నిధుల ద్వారా అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాను అన్నింటికంటే విద్యకే ముఖ్య ప్రాధాన్యత ఇస్తానని రాబోవు రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్మల్ నియోజకవర్గంలో విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో తరలివెళ్లిన ప్రభుత్వ విద్యా సంస్థలు తిరిగి రప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్డీవో , స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై అధికారుల ఇష్టారాజ్యం

**పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వ రు....!? కానీ**

**రియల్ వ్యాపారులకు అక్రమ లే అవుట్ లకు అనుమతు లు...... !?**

**రెవిన్యూ అధికారుల పనితీరు పట్ల అనుమానాలు!!**

**జిల్లా లో వందల ఎకరాలు కబ్జా......?**





ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 19, (ప్రజాజ్యోతి)

అసైన్మెంట్ భూములు రియల్ వ్యాపారస్తుల చేతిలోకి వెల్లా యి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి న అనంతరం భూములకు విప రీతంగా ధరలు పలకడంతో అదిలాబాద్ జిల్లాలో గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు, అసైన్ మెంట్ భూములు, రియల్ వ్యా పారులైన అప్పటి బిఆర్ఎస్ నాయకుల చేతిలోకి వెళ్లాయి. ప్రభుత్వ భూములు కాపాడా ల్సిన అధికారులు, అధికార పార్టీ నాయకులు రియల్ వ్యా పారులతో చేతులు కలపడం వల్ల వందలాది ఎకరాల ప్రభు త్వ భూములు కబ్జాలకు గురై, విచ్చల విడిగా అక్రమ లే అవు ట్ లు వెలిశాయన్న ఆరోపణ లు ఉన్నాయి. కానీ పేద ప్రజ లు ఇప్పటికి ఇళ్ల స్థలాల కోసం అధికారుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రతి నిత్యం ప్రదక్షణలు చేస్తూనే ఉ న్నారు. పేద ప్రజలు నివశిస్తు న్న భూములలో వారికీ ప్రభు త్వం నిబంధనలు అడ్డు రాగా, రియల్ వ్యా పారులకు నిబం దనలు ఉండవా? అంటూ నిరుపేదలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ పట్ట ణ శివారులో ఉన్న 72 సర్వే నంబరులో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వక పో గా, పక్కనే ఉన్న అసైన్మెంట్ భూముల్లో జోరుగా అక్రమ లే అవుట్ లు వెలుస్తున్నా అధికా రులు చూసిచూడన్నట్లు ఉం టూ మౌనం వహించడం వెనుక మతలాబు ఏమిటని ప్రశ్నిస్తు న్నారు. ఇటీవల రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణలకు గురైన అసైన్మెంట్, ప్రభుత్వం భూము ల గురించి అధికారులకు నివే దిక అడిగినట్లు తెలిసింది. దిం తో అయినా కబ్జాకు గురైన వం దలాది ఎకరాల భూమల జోలి కి వస్తుందా జిల్లా ప్రజలు ఆశా భావం వ్యక్తం

ప్రాంతంలో గల 72 సర్వేనంబర్ లో సుమా రు 400 ఎకరాల భూములలో ప్రభుత్వ భూములు, అసైన్ మెంట్ భూములు ఉన్నాయి. నేడు ఈ భూములకు కోట్లల లో డిమాండ్ ఉంది. గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ అండదండలతో రియల్ వ్యా పారం మూడు పువ్వులు - ఆరు కాయలుగా కొనసాగింది. ప్రజల నుండి ఆరోపణ వచ్చినా, పత్రి కలలో కథనాలు వచ్చినా అధి కారులు స్పందించకపోవడం ప ట్ల పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. గతంలో జెడ్పిస మావేశంలో నేరడిగొండ జెడ్పి టిసి సభ్యుడి హొదాలో నేటి ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అసైన్మెం ట్ భూముల ఆక్రమణలు పై సమావేశంలో చర్చించడం సంచ లనం సృష్టించింది. జడ్పీ స మావేశంలో చర్చ జరిగినా, ఇం తవరకు అధికారులు స్పందిం చి చర్యలు తీసుకున్న దాఖలా లు లేవు. గతంలో 72 సర్వే నంబర్ లో ఎల్ఐసి ఏజెంట్స్ హౌసింగ్ సొసైటీకి ఇచ్చిన భూములలో సైతం రియల్ వ్యాపా రస్తులు అక్రమ లే అవుట్లు చేశా రని, గతంలో ఆదిలాబాద్ కలెక్ట ర్ కార్యాలయం ముందు ఎల్ఐ సి ఏజెంట్లు ధర్నాలు చేసినా అ ధికారులు స్పందించక పోగా, ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం మారడడం వల్ల ఎల్ఐసి ఏజెం ట్లు మళ్లీ ఇటీవల అధికారుల కు వినతి పత్రం సమర్పించిన ట్లు ఆ సంఘం నాయకులు చందర్, కాంత్ రెడ్డి, మేకల మ ల్లన్న లు తెలిపారు. అదిలాబాద్ జిల్లాలో అసైన్మెంట్ భూములలో విచ్చలవిడిగా గతంలో లే అవుట్ వెలసిన భూములలో అధికారులు అక్రమలే అవుట్ అంటూ ప్లెక్సీలు పెట్టి, గుర్తులను తొలగించినా, కొన్నాళ్ళ త రువాత యధావిధిగా లే అవు ట్ పనులు జరుగుతున్నా అధి కారులు పట్టించుకోక పోవడం పట్ల పలు అనుమానాలు

చేస్తున్నారు. ప్ర భుత్వ భూములపై ప్రభుత్వం నివేదిక కోరడడం తో రియల్ వ్యాపారులు, గత బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆందోళన చెం దుతున్నట్లు తెలుస్తుంది. కాంగ్రె స్ పార్టీ నాయకులతో మచ్చిక చేసుకోవటానికి పైరవీలు సాగి స్తున్నట్లు తెలుస్తుంది. అదిలా బాద్ పట్టణ శివారు

వ్య క్తం అవు తున్నాయి. ఇచ్చోడ మండలంలోని జాతీయ రహ దారి ఇస్లాం నగర్ వద్ద అసైన్ మెంట్ భూము లలో పక్కన గ ల అసైన్మెంట్ భూముల్లో లే అ వుట్ వేసి చేసిన అధికారులకు పిర్యాదులు చేసినా స్పందన లేదు. లే అవుట్ చేసి, ప్లాట్లను విక్రయి ంచారు. ఇచ్చోడ మండలం గుబ్బగ్రామ శివారు లో అక్రమ లేఅవుట్‌లలో కొంత భా గం అసైన్ మెంట్ భూమి ఉంది. మండలంలో 118సర్వే లో కొందరు అక్రమ పట్టాలు చేసు కోగా, మరికొందరు ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. ఇచ్చోడ మండలం లోని అడిగాం (కే) శివా రంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకుడొకరు అసైన్మెంట్ భూమిని పట్టా మార్పిడి చేసు కున్నారు. నేరడిగొండ మండలంలోని కుంటాల జలపాతం క్రాస్ రోడ్డు వద్ద అసైన్ మెంట్ భూమిని అక్రమ లే అవుట్ చే శారు. ఇందులో అప్పటి ఎమ్మె ల్యే రాథోడ్ బాపూరావు పాత్ర ఉందని, విచారణ జరిపించాలని జడ్పీ సమావేశంలో అధి కార పక్ష ప్రజా ప్రతినిధులు ఆరోపించిన సంగతి విధితమే.

### విచారణ చేపట్టాలి

అదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూములలో, అసైన్మెంట్ భూ ములలో గత ప్రభుత్వ హ యాంలో వెలసిన అక్రమ లే ఔ ట్ లపై సమగ్ర న్యాయ విచార ణ జరిపించాలని మాజీ జెడ్పి టిసి సభ్యుడు మునేశ్వర్ నా రాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో అధికార పార్టీ అం డదండలతో విచ్చలవిడిగా అ క్రమ లే అవుట్ లు వెలిశాయి అని అయన ఆరోపంచారు.

### పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి తుడుం దెబ్బ డిమాండ్

ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గోడంగణేష్, జిల్లా అధ్యక్షుడు పర్కబాపూ రావు లు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ పట్టణ శివారులో 72 సర్వే నంబర్ లో ప్రభుత్వం కు చెందిన 22 ఎకరాల భూ ములలో 2040 మంది పేద ఆ దివాసిలు నివాసం ఉంటున్న వారికి జివొనంబర్ 58 ప్రకారం ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వా లని వారు డిమాండ్ చేశారు. కోట్ల లో ధరలు పలకడం తో అధికారులు, రాజకీయ నాయ కులు పేదల భూమిని కబ్జా చేయటానికి ప్రయత్నం చేస్తున్నా రని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చినందున ఇళ్ల స్థలా లకు పట్టాలు ఇచ్చి, ఇళ్ళు ని ర్మించాలని వారు కోరారు.

## భారతీయభాషల సాహిత్య సమ్మేళన పురస్కారమును అందుకున్న వెంకట్

నిర్మల్ ఫిబ్రవరి 19( ప్రజాజ్యోతి



నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ రచ యితల వేదిక జిల్లాప్రధాన కార్యదర్శి, ,మల్లి నాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్యని ర్వాహక అధ్యక్షులు ,కవియాత్ర, నిర్మలభారతి ప్రధాన కార్యదర్శి, ప్రముఖవ్యా ఖ్యాత,పద్యకవి బి వెంకట్ ఈ నెల 17,18,19 తేదీలలో మహారాష్ట్రపూణే జిల్లాలోని రంజన్ గణపతి క్షేత్రం సన్నిధిలో మహారాష్ట్ర రాజ్య సాహి త్య సంస్థ, సంస్కృతి మండల్ ఆణి,షోలాపూర్ జిల్లా కావ్యప్రేమీ శిక్షణ మంచ్ ఆధ్వర్యములో జరిగిన జాతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనము, మరియు భారతీయభాషల సాహిత్య సమ్మేళన మున పురస్కార ములను శిక్షక ప్రేమి కావ్య మంచ్ అధ్యక్షులు ఆనంద్ ఘోడేకర్, సాహిత్య సమ్మేళన అధ్యక్షులు డా. శ్రీపాల్ సబ్నీస్, పూణే జిల్లా ఉపాధ్యక్షులు, బహు భాషా కావ్య సంయో జకులు మొహమ్మద్ షకీల్ జాఫరీ,మహారాష్ట్ర రాజ్య సాహిత్య పరిషత్ అధ్యక్షులు రాజన్ లాఖే, మహారాష్ట్ర సంస్కృతి మండల్ అధ్యక్షులు విలాస్ సిందగీకర్ ,కావ్యప్రేమీ శిక్షక మంచ్ అధ్యక్షులు కాళి దాస చేవడేకర్ ,విశాల్ అంధారే,జయ నేరే,కవితా కతానే మొదలగు ప్రము ఖుల చేతుల మీదుగా అందుకున్నారు. పముఖకవు లు,సభా సంయోజకులు-కృష్ణ షిండే,సందీప్ వాఘూలే, రంజిత్ పవార్ లు అభినం దించారు. అక్కడ భారతీయ భాషలుయగు సంస్కృతం, హిందీ, తెలుగు సాహిత్యములపై సందేశ మిచ్చా రు . స్వియరచన తెలుగు పద్యాలను, సంస్కృతశ్లోకాలను రాగ యుక్తంగా ఆలపించారు. బహుభాషా కవులు వెంకట్ ను అభినం దించారు.మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ అధ్య క్షులు దృశ్య కవి అమరకుల చక్రవర్తి, కవులు, కళాకారులు వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## త్వరితగతిన అర్జీల సమస్యలు పరిష్కారం

**ప్రజావాణిలో 19 దరఖాస్తులు**

**అదనపు కలెక్టర్ శ్యామల దేవి**

ఆదిలాబాద్ బ్యూరో పిబ్రవరి 19, (ప్రజాజ్యోతి)



ప్రజా వాణి లో వచ్చిన దరఖా స్తులను త్వరితగతిన పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ రాహు ల్ రాజ్ ఆదేశించారు. సోమవా రం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ (రెవె న్యూ )శ్యామల దేవి అర్జీ దారు ల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ మండలాల నుండి వచ్చిన అ ర్జిదారుల నుండి 19 దరఖాస్తు లు స్వీకరించడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికా రులు అర్జీ దారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. వ్యవసాయం,ఉపాధి కల్పన, పంచాయితీ, ఎస్సీ కా ర్పొరేషన్, బ్యాంకు రుణాలు, పోలీస్, రెవెన్యూ శాఖలకు సం బంధించిన అర్జీలు బాదితులు సమర్పించారు.ఈ ప్రజావాణి లో ఆర్డీఓ స్రవంతి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నిర్మల్ ఫిబ్రవరి 19( ప్రజాజ్యోతి )



సోమవారం బహుజన సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరిం చుకొని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద గల చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయ ంతిని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన రాజ్య స్థాపనకై చత్రపతి శివాజీ మహారాజ్ అహర్నిశలు శ్రమిం చాడని ఆయన వీరోచిత గాథలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ముందుకు సాగాలని కోరారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ,వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కత్తి నవీన్ ,జిల్లా ఉపాధ్యక్షుడు దామ భూమే ష్, పట్టణ ప్రధాన కార్యదర్శి జైల లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ చత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలి

: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ ఫిబ్రవరి 19( ప్రజాజ్యోతి)

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణం లోని శివాజీ చౌక్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీ జె ఎల్పీ నేత నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి. జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజు మహారాష్ట్రలోని మరాఠా సామ్రాజ్యానికి అధిపతి అయి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓ బి సి ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిన మహానీయుడని అన్నారు. ప్రజలందరూ చత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు

## పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



బాసర ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయం ఉన్నత పాఠశాలను పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన బృందం పరిశీలించారు. ఎల్వి జెడ్పిఎస్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నరేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎన్. మల్లన్న కొలుర్ జెడ్పిఎస్ఎస్, విజయ్ కుమార్ జెడ్పిఎస్ఎస్ కుబీర్ సందర్శించి విద్యార్థుల ప్రాజెక్టు నోట్స్, ఇంటర్నల్ మార్కుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. పారదర్శకంగా మార్కులు ఇచ్చారా లేదా అని తెలుసుకొనుటకు విద్యార్థులకు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. సంతృప్తిని వ్యక్తం చేసి వెరిఫికేషన్ సర్టిఫికేట్ ను ప్రిన్సిపాల్ బాబూరావు జారికోటే కు అందించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాసరలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



బాసర ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లా బాసర రైల్వే స్టేషన్ సమీపంలో గల చౌరస్తా లో ఛత్రపతి శివాజీ 394 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు గ్రామస్తులు.చత్రపతి శివాజీ విగ్రహానికి అన్ని పార్టీలకు అతీతంగా గ్రామస్తులు కలసి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ అందరి వారని యువత శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. భారతజాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, హిందూ ధర్మం కోసం పోరాటం చేసిన యోధుడు శివాజీ అని కొనియాడారు.ప్రతి పౌరుడు ముందుగా దేశ భద్రతకు పాటు పడుతూ దేశ హితం కోసం ముందు కెళ్లాల న్నారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ,సంస్కృతి,సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణరావు మారుతి పటేల్ జ్ఞాని పటేల్ శ్యామ్ పటేల్ కిషోర్ దేశాయ్ పి సాయినాథ్ మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# జోగులంబా అమ్మ వారిని మరియు బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి జూపల్లికృష్ణరావు



అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి)ఫిబ్రవరి 19 :

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లో జోగులాంబ



అమ్మవారిని మరియు బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్రఆబ్కారీ శాఖ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎఐసిసి కార్యదర్శి ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ, సంపత్ కుమార్,ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి.గద్వాల్ జిల్లా జడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య వీరంతా దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**: జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహన్**

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 19 :

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లో వివిధ ప్రాంతల నుండి ఆసరా పెన్షన్లు 3 , ఉపాధి కల్పన 8, భూ సమస్యలపై ఇతర సమస్యలకు సంబంధించి 29, మొత్తం 40 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం లో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో తప్పిదాలు లేకుండా సత్వరమే పరిష్కరించాలి

**: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**




గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 19 :

ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ పరిశీలన జరపాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. జాబితాలో మార్పులు - చేర్పులు, పేర్ల తొలగింపులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో సీ.ఈ.ఓ సమీక్ష జరిపారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం -7, ఫారం-8 దరఖాస్తులను రోజువారీగా పరిశీలిస్తూ, వెంటదివెంట పరిష్కరించేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జాగ్రత్తగా గుర్తించాలని, వయో వృద్దులు, సెక్స్ వర్కర్లు, దివ్యంగులైన ఓటర్లను గుర్తించేందుకు, వారు పోలింగ్‌లో పాల్గొనేలా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే జరిపించాలన్నారు. ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా ప్రత్యేక దృష్టిని సాధించాలని , అన్ని కళాశాలలలో కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం అవసరమైన బ్యాలెట్ పత్రాల ముద్రణ తదితర వాటిని చక్కబెట్టుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ అధికారులతో మాట్లాడుతూ, ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల యువతలు ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల వద్ద స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. గత శాసనసభ ఎన్నికల లో తక్కువ పోలింగ్ అయిన ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి లోక్ సభ ఎన్నికలలో మహిళలు ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలన్నారు.వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, సిపిఓ లక్ష్మణ్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహన్‌కి వినతిపత్రం

## అందజేసిన పిడిఎస్ యు జిల్లా కమిటీ

గద్వాల్( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 19:

జోగులాంబ గద్వాల్ జిల్లా జిల్లా అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్‌కి వినతిపత్రం అందజేసిన సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ. .గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కి

**విషయం:**

1) గురుకుల పోస్టులన్నిటిని పైనుంచి కిందికి డియల్, జయల్, పిజిటి, టీజీటీ) పద్ధతిలో భర్తీ చేయాలి. టీఎస్ పిఎస్, జేఎల్ ఫలితాలను వెంటనే ప్రకటించాలి.

2) అభ్యర్థుల నుండ రిలయన్మెంట్ అప్డేట్స్ తీసుకోవాలి.

3) పోస్టులు బ్యాక్ లాగ్ గా మిగిలిపోకుండా రెండవ లిస్టును ప్రకటించాలి.

4) అన్ని పోస్టులకు జనరల్ ర్యాంక్ లిస్టు(జి ఆర్ ఎల్) ను ముందుగానే ప్రకటించాలి.గత పదేళ్ల నిరుద్యోగుల బతుకులతో చెలగాటం ఆడిన కేసీఆర్ సర్కారుకు రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా నిరుద్యో గులు తగిన బుద్ధి చెప్పి సాగనంపారు.ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని విశ్వసించి మీకు అధికారం ఇచ్చారు.గత రెండు నెలలుగా మీ పాలన ప్రజల అభిమానం చూరగొంటున్నది.కానీ, గురుకుల బోర్డు అసంబద్ధ నిర్ణయాలతో వేలాదిమంది నిరుద్యోగులు,వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ గురుకులాల్లో ఉపా ధ్యాయ నియామకాలలో గురుకుల బోర్డు అన్యాయమైన, వివాదాస్పద నిర్ణయాలతో అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతున్నది. నోటిఫికేషన్ లో పేర్కొన్న విధంగా గురుకుల ఉపాధ్యాయ నియామకాలలో మొదటగా పై స్థాయి ఉద్యోగాల డిఎల్, జే యల్ ,తర్వాత కింది స్థాయి ఉద్యోగాలు (పి జి టి,టి జి టి, టీజీటీ భర్తీ చేయాలి. కాని ప్రస్తుతం అన్ని పోస్టులను ఇష్టారీతిన ఒకేసారి నియామకాలు చేస్తున్నారు.ఇలాంటి పరిస్తితిలో ఒకే వ్యక్తి ఒకటి కన్నా ఎక్కువ ఉద్యోగాలలో ఎంపిక అవ్వడం జరుగుతుంది.కొందరు అభ్యర్థులైతే నాలుగు చొప్పున ఎంపిక అవుతున్నారు. మెజారిటీ పోస్టులకు ఇలాగే జరుగుతుంది. ఒక్కో అభ్యర్థి 2,3 పోస్టుల చొప్పున ఎంపిక కావడం వల్ల, మెరిట్ లో తర్వాత ఉన్న వారికి అవకాశం లేకుండా పోతు ంది.ఎక్కువ ఉద్యోగాలు వచ్చిన వ్యక్తి ఒక ఉద్యో గాన్ని తీసుకుని, మిగతా వాటిని వదిలేసి వెళ్లడం, ఆ ఉద్యోగాలు అలాగే ఖాళీగా ఉండిపోవడం జరుగు తుంది.ఈ విధంగా దాదాపు 3000 నుండి 3500 ఉద్యోగాలు బ్యాక్ లాగ్ పోస్టులుగా మిగిలిపోయే పరిస్థితి ఉన్నది. ఇలా వేల సంఖ్యలో పోస్టులు మిగిలిపోవడం వల్ల, మెరిట్ ఉండి కూడా ఉద్యోగం పొందలేక నిరుద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతారు. కావున ఇట్టి విషయమై మీరు తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి, పైస్థాయి నుంచి కిందిస్థాయికి పోస్టులను భర్తీ చేసేలా, రిలేక్స్మెంట్ ఆప్షన్ లేదా 2 ఆప్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.గురుకుల నియామకాల్లో జనరల్ ర్యాంక్ జి ఆర్ ఎల్ ప్రకటించకపోవడంతో అభ్యర్థులకు అనేక అనుమానాలు వస్తున్నాయి. ఈ అనుమానాలను నివారించడం కోసం తక్షణమే గురుకుల సహా ఇతర పోస్టులు అన్నిటికీ జనరల్ ర్యాంక్ లిస్టును ప్రకటించాలి.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీఎస్ పీఎస్సీ ,జూనియర్ లెక్చరర్ ఫలితాలను కూడా ముందుగా ప్రకటిస్తే మరింత మందికి న్యాయం జరుగుతుంది. నియామకా




లు వరుస క్రమంలో జరిపి వేలాది ప్రతిభ,అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేసి, వారి కుటుంబాల్లో సంతోషం నింపాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చందు, రణ్, స్తుతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

## హాజరైన మంత్రి జూపల్లి

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి19:

జోగు లాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాబో వు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని, అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తా ఏ జి ఆర్ ఫంక్షన్ హాల్లో.మరియు గద్వల్ మండలము జమి చెడ్ సి ఎన్ జి,ఫంక్షన్ హాల్ లో ముఖ్య నాయ కులు, కార్యకర్తలతో భారీ సమావేశం ఏర్పాటుచేసి ఎన్నికల్లో ఎలా ముందుకు పోవాలో నాయకులు ప్రసంగిం చారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ..రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మనమ ఒదరం కలిసికట్టుగా పనిచేసి మన పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఘన విజయాన్ని సాధించాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ బీదల పార్టీ ,అభివృ ద్ధివైపు నడిపించే పార్టీ గనుక అందరూ కూడా పార్లమెం ట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేసి ఘనవిజయం సాధించాలని ఆయన అన్నారు.సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ..గడిచిన పదేళ్లలో కెసిఆర్ నియంత పాలన చేసి రాష్ట్రాన్ని లూటీ చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో విసుగు



చెందిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికార విచారని రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మీ అమూల్య ఓటును కాంగ్రెస్ పార్టీ గుర్తుపై వేసి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.ఆలంపూర్ లో అనివిధలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది అన్ని గ్రామాల్లో కూడా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను ఎవరు కూడా భయపడవలసిన అవసరం లేదు ఏ మండల ఆఫీసుకి వెళ్లిన పోలీస్ స్టేషన్కు వెళ్లిన ఎక్కడికి వెళ్లినా కూడా అన్ని విధాలుగా మీ అందరికీ అండగా ఉంటానని మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్. జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ.. గద్వాల పట్టణంలో నేను ఓడిపోయినప్పటికిని ప్రతి కార్యకర్తకు ఏ సమయం వచ్చినా ఏ ఆపద వచ్చినా నేను అండగా ఉంటాను ఎవరు కూడా అధైర్యపడవలసిన అవసరం లేదు నన్ను మీ గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారు కాబట్టి నేను మీ ఇంటి ఆడపడుచు గా మీ ఇంటి అక్కా చెల్లెలుగాఏ ఆపద వచ్చిన నేనుంటాను. అంతేకాకుండా గద్వాల అభివృద్ధి విషయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు దారా ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు కొనసాగుతున్నము అంతేకాకుండా జూపల్లి కృష్ణారావు కూడా మా గద్వాల విషయంలో అన్ని విధాలుగా సహా యకర్తలుగా అండదండలుగా ఉంటారని మనస్ఫూర్తిగా మంత్రి జూపల్లి కూడా అల్లంపూర్ గద్వాలకి అన్ని విధా లుగా సహాయ సహకారతలుగా ముందుండి నడిపి స్తామని మాటే వినడం. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో ఎవరిని నిలబెట్టిన మనము కచ్చితంగా గెలిపించుకొని తీరాలి ఇంతకుముందు ఎక్కడున్నా నాయకులు ఇద్దరు ఓడిపోవడం జరిగింది అలాంటి తప్పు మళ్ళీ జరగకుండా జాగ్రత్తగా చూసుకొని ముందు జరగబోయే ఎలక్షన్లకు మీరందరూ కూడా సిద్ధంగా ఉండాలని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రవంలో ఆబ్కారి ,టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు తో పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ,వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఎ, సంపత్ కుమార్,జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, ఎమ్మెల్సీ కూచ్చుకుల్ల దామోదర్ రెడ్డి ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి మాజీ ఎంపీ మందా జగన్నాథం ,సౌత్ ఇండియా కాంగ్రెస్ కమ్యూనికేషన్ చైర్మన్ రాజు రెడ్డి అలంపూర్ తాలూకా అన్ని మండలాల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# యువత సమాజసేవ అలవర్చుకోవాలి

## ఎంఈఓ అశోక్ కుమార్

అలంపూర్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 19:

నేటి యువత సమాజసేవ అలవర్చుకోవాలని మండల విద్యాధికారి అశోక్ కుమార్ తెలిపారు. సమసమాజ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం అల్లంపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చత్రపతి శివాజీ 394 వ జయంతి నిర్వహించారు.చత్రపతి శివాజీ చిత్రపటానికి ట్రస్టు సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అల్లంపూర్ మండల విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చత్రపతి శివాజీ 1630 ఫిబ్రవరి 19న జన్మించారని ప్రజల కొరకు ప్రభువు అన్న రీతిలో గొప్ప పరిపాలన చేశారని కొనియాడారు. పరమతం పట్ల గౌరవం కలిగి ఉన్నాడని అన్నారు. ఆయన సైన్యంలో కులాలకు అతీతంగా సైనికులుగా పనిచేశారని, శూద్ర కులాల ప్రజలకు ఆయుధం ఆత్మగౌరవం అందించారు అన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం శ్రమించిన గొప్ప చక్రవర్తి అని అన్నారు. చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, న్యూప్లాట్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుదేవ్ ఉన్నత పాఠశాల, శారద ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 141 మంది విద్యార్థిని విద్యా



ర్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ పంపిణీ చేశారు. వచ్చే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి మండలానికి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు ప్రధానోపాధ్యాయులు అనీఫ్, డైరెక్టర్లు వెంకట్రామయ్య శెట్టి, జాన్సన్, రాజు, ఆశన్న, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, నరసింహ, ఆలీ అక్బర్, అబ్దుల్ హక్, మాబు సాబ్, మాలిక్ భాష, రామకృష్ణ, బలగం నాగరాజు ,వివిధ పాఠశాలలఉపాధ్యాయులువిద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# డీఎస్పీకి ఘన వీడ్కోలు



కల్వకుర్తి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)

కల్వకుర్తిలో డిఎస్పీగా నిధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న డిఎస్పి పార్థసారథి పార్థసారధికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిబ్బంది నాయకులు పూలతో ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన వరంగల్ ఏసిపి గా వెళ్లారు ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున ,ఎస్ఐ మాధవరెడ్డి, నాయకులు ఆనంద్ కుమార్, మబ్బు సాయన్న, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ ,వెంకట్ రెడ్డి, సతీష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# యావత్తు మానవజాతికి ఆదర్శప్రాయుడు సద్గురు సేవాలాల్ మహారాజ్

**గిరిజనలు ఆత్మగౌరవాణి పెంపొందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సేవలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించింది**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**బంజరుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్**

**జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్**

కల్వకుర్తి, ఫిబ్రవరి 19( ప్రజాజ్యోతి)



బంజారా జాతికే కాదు యావత్తు మానవ జాతికి ఆదర్శప్రాయుడు సద్గురువు సేవాలాల్ మహారాజ్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని సోమవారం కల్వకుర్తి పట్టణ కేంద్రం లోని ర్యాలీ నిర్వహించారు అనంతరం నూతనంగా నిర్మిస్తున్న బంజారా ఎస్సీ కమిటీ హాల్ దగ్గర ఏర్పాటు చేసిన మహబూబ్ కార్యక్ర మంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లా డుతూ తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి లంబడిలా ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సద్గురువు సేవాలాల్ మహారాజు జయం తిని అధికారికంగా ప్రకటించి నిర్వహించడం ఆదివాసి గిరిజన లంబాడీల ఆత్మగౌరవాన్ని పెంపొందించ డమేన ని పేర్కొన్నారు బంజారా భవన నిర్మాణం పూర్తి కావడానికి మరో 15 లక్షల రూపాయలు ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు అనంతరం ప్రతి గిరిజన తండాల్లో బీటీ రోడ్లు నూతన గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తానని ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఇప్పటికే ప్రతి గ్రామానికి సిసి రోడ్ల ప్రెసిడెంట్లు ఇచ్చామని తెలిపారు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటాడని ఎమ్మెల్యే తెలిపారు మహనీయుని చరిత్రను మన భావితరాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని చెప్పారు 285 సంవత్సరాల క్రితం పుట్టిన సద్గురువు సేవాలాల్ మహారాజు అహింస మార్గంలో మానవ జాతిని నడిపించాలని అనుక్షణం తప్పించేవారని మూగ జీవుల బలిని వ్యతిరేకించారని ఎన్నో కష్టాలను కూడా ఎదురించి చివరకు తన ప్రాణాలను సైతం లెక్కచే యకుండా అర్పించేందుకు సిద్ధపడ్డ మహనీయుడు అడుగు జాడల్లో మనమందరం కలిసి నడవాలని ఆయ న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, హనుమాన్ ఆలయ చైర్మన్ హనుమాన్ నాయక్, నాయకులు రమేష్ నాయక్, గిరి నాయక్, నిరంజన్ నాయక్ ,విజయ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సంతు యాదవ్, బంజారా నాయ కులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా వరసిద్ధి వినాయక స్వామి కళ్యాణం

* పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు.
* భోజన వసతి ఏర్పాటుచేసిన బాలసాని కుటుంబ సభ్యులు





**వెంకటాపురం ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెం పంచాయతీ కేంద్రం (ఇష్టపురి)లో వేంచేసి ఉన్న శ్రీ ఏకదంతా వరసిద్ధి వినాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా అంగరంగ మహా వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ వారు స్వామి వారి ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి బహు సుందరంగా తీర్చిదిద్దారు.స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా వీక్షించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.కళ్యాణ మహోత్సవం అనంతరం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల సౌకర్యార్థం మండల కేంద్రానికి చెందిన బాలసాని.ముత్తయ్య కుమారులు బాలసాని.వేణు,అశ్వపతి భోజన వసతిని ఏర్పాటు చేశారు.స్వామివారి కళ్యాణానికి వచ్చిన భక్తులందరూ తీర్థ ప్రసాదాలతో పాటు కడుపారా భోజనాలు చేశారు.బెస్తగూడెం గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణాన్ని విజయవంతంగా జరిపించారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసే గిరిజనేతరులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



* ఏఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కోర్స. నర్సింహమూర్తి

**వెంకటాపురం ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం 1/70 చట్టాన్ని యదేచ్ఛగా ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహమూర్తి ఆరోపించారు.నాయకుల గూడెం గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో గిరిజనులు,ఆదివాసీలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. అందుకు గిరిజనులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వెంకటాపురం తాసిల్దార్ కార్యాలయంలో యూడిసి సమ్మయ్యకు నర్సింహమూర్తి ఆదివాసీలతో కలిసి సోమవారం మెమొరాండం ఇచ్చారు.ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ప్రతి సెంటు ప్రభుత్వ భూమి ఆదివాసీలకు చెందుతుందని 1/70 చట్టం చెప్తోందనీ రెవెన్యూ అధికారికి తెలియజేశారు.భూమికి సంబంధించిన కాగితాలు చూపెట్టాలనీ ఆదివాసీలను అధికారులు అడిగి బెదిరింపు చర్యలకు పాల్పడటం నేరం అవుతుందని అన్నారు.గిరిజ నేతరులను మాత్రమే ఆధారాలు అడగాలని చట్టం చెప్తున్నట్లు ఆయన రెవెన్యూ అధికారులకు సూచించారు. ఎన్నో ఏళ్లుగా నాయకుల గూడెం గిరిజనులు ఇంటి స్థలాలులేక ఒకేఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వారికి ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని మెమొరాండంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ నేటికీ ప్రభుత్వ భూములను గిరిజనేతరులు కబ్జా చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పించారు.సంబంధంలేని గిరిజనేతరులు తమభూమి అని నివాసాలు ఖాళీ చేయాలని బెదిరింపు చర్యలకు పాల్పడటంపైన ఆయన మండిపడ్డారు.రెవెన్యూ రికార్డ్ ల ప్రకారం వెంకటాపురం జీ సర్వే నంబర్54,55,56 లోని భూమి ప్రభుత్వ భూమి గా ఉన్నదని,కానీ కొంతమంది అక్రమార్కులు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు అండగా నిలబడితే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.నాయకుల గూడెం ఆదివాసీల పక్షాన ఏ ఒక్క రాజకీయపార్టీ నిలబడక పోయిన ఆదివాసీ నవనిర్మాణ సేన ఖచ్చితంగా అండగా నిలబడుతుంది అన్నారు. సర్వే నంబర్ 54,55,56 లోని ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేయకుండ చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకు ఉన్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుంజ.మహేష్, ఉమ్మడి. యేసు, రాంబాబు ఆదివాసీలు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

* బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు
* బిజెపి నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**మహబూబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు చర్చించుకుంటున్నారని కార్యకర్తలు మోడీ చేసిన అభివృద్ధిని ఇంటింటా ప్రచారం చేసి మూడోసారి మోడీ ప్రధాని కావడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన జిల్లా కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా వల్లబు వెంకటేశ్వర్లు, మీ రెడ్డి సురేందర్ బానోతు కృష్ణ ,డాక్టర్ తోట సంపత్, తుంపిల్ల శ్రీనివాస్, అడ్వకేట్ వెలుగుచి నాగశాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ధర్మపురి వెంకన్న మోసంగి మురళి నాయిని ధర్మారెడ్డి జిల్లా కార్యదర్శిలు రామడుగు వెంకటాచారి బానోతు శ్రీను మాధవ్ పెద్ది విజయ శ్రీ కొలుపుల శంకర్ చిట్టి మల్ల శ్రీను జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస రావు జిల్లా అధికార ప్రతినిధి తార హిందూ భారతి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోతు రాంబాబు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి విజేందర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆలూరి శ్రీనివాసరావు ప్రకటించారు.

## ఛత్రపతి శివాజీ గొప్ప పోరాట యోధుడు



**తొర్రూరు, ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి ):** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం తొర్రూరు లో స్థానిక ఆర్యభట్ట స్కూల్ ఆవరణలో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ మొగలాయిల పాలనలో హిందువుల దేవాలయాలు ధ్వంసం చేసి,మహిళల మాణ ప్రాణాలు దోచుకొని మొత్తం భారత్ ను ఇస్లామీకరణ చేయాలని కుట్రలకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధాలు చేసి ,భవానీ మాత ఇచ్చిన ఖడ్గం తో 370 యుద్దాలు చేసి హిందూ సామ్రాజ్య స్థాపనకు కృషి చేసిన గొప్ప పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. భారత దేశంలో పురాతన దేవాలయాలు ఇంకా మిగిలి ఉన్నాయి అంటే అది ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాటం కారణంగానే ఉన్నాయి అని తెలిపారు.శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తి తో నేడు నరేంద్ర మోడీ గారు మన వారసత్వ సంపద అయిన ప్రఖ్యాతి చెందిన వివిధ ధేవాలయాల పునరుద్ధరణ చేసి అభివృద్ధి చేస్తున్నారు అని, శివాజీ స్ఫూర్తి తో ప్రతీ ఒక్కరూ ధర్మం కోసం,దేశం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా అధికార ప్రతినిధి 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, పైండ్ల రాజేష్, నడిగడ్డ ఉపేందర్, రాయపురం రాజకుమార్, గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ,రాజ్ కుమార్, పెండ్యాల గణేష్, కొండ రాజు,జి.సిద్దు, తూర్పాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

* బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు
* బిజెపి నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**మహబూబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు చర్చించుకుంటున్నారని కార్యకర్తలు మోడీ చేసిన అభివృద్ధిని ఇంటింటా ప్రచారం చేసి మూడోసారి మోడీ ప్రధాని కావడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన జిల్లా కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా వల్లబు వెంకటేశ్వర్లు, మీ రెడ్డి సురేందర్ బానోతు కృష్ణ ,డాక్టర్ తోట సంపత్, తుంపిల్ల శ్రీనివాస్, అడ్వకేట్ వెలుగుచి నాగశాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ధర్మపురి వెంకన్న మోసంగి మురళి నాయిని ధర్మారెడ్డి జిల్లా కార్యదర్శిలు రామడుగు వెంకటాచారి బానోతు శ్రీను మాధవ్ పెద్ది విజయ శ్రీ కొలుపుల శంకర్ చిట్టి మల్ల శ్రీను జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాసరావు జిల్లా అధికార ప్రతినిధి తార హిందూ భారతి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోతు రాంబాబు ఎస్సీ మోర్చా జి ల్లా అధ్యక్షులు బొల్లంపల్లి విజేందర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆలూరి శ్రీనివాసరావు ప్రకటించారు

## సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలి

*ఆది వాసి సేన రాష్ట్ర సాయక కార్యదర్శి పోలేబోయిన ఆదినారాయణ



**మంగపేట,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):** ఆదివాసి సంఘాల నాయకులు మేధావులు యువకులు అందరూ ఐక్యంగా మేడారం జాతర అభివృద్ధి పనులు భాగస్వాములు అవ్వాలని ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలతో మేడారం జాతర ప్రసిద్ధి చెందిలా నిర్వహించలాని కోరుతున్నాను ఆదివాసి ప్రజల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ఆదివాసీ ఆసియాలోని అతిపెద్ద ఆదివాసుల జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు వనదేవతల జన జాతర ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయపద్ధంగా నిర్వహిస్తున్న జాతరకు తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర,చత్తీస్గడ్, ఒడిశా రాష్ట్రాల ఆదివాసీ ప్రజలు వన దేవతలు సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటారు. పుష్యమాగా మాసంలో ఆదివాసుల ఇలవేల్పుల జాతర్లను వారి సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ జాతరను జరుపుకుంటారు. కోట్లాదిమంది ప్రజలు హాజరయ్యే సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ సమన్వయం తో ఆదివాసీ ప్రజాప్రతినిధులు, పూజారులు,తలపతుల విశిష్టమైన కృషికి ఆదివాసి ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా వన దేవతల జన జాతర కుంభమేళను తలపించే విధంగా కొనసాగుతుంది. ఈ దేశ మూలవాసులు ఆదివాసుల ఆచార విశ్వాసాలు ప్రత్యేకమైనవి చెట్టు, పుట్ట, గట్టు, ప్రకృతిని పూజించే వన దేవతల జాతర రెండేళ్లకొక్కసారి వచ్చే ఫిబ్రవరి మాసం మాఘశుద్ధ పౌర్ణమి రోజున వనం నుంచి జనంలోకి తల్లులు ఆగమనం ఆదివాసుల సాంప్రదాయ బద్ధంగా జరుగుతుంది. ఇంతటి విశిష్టత కలిగిన ఆదివాసుల జాతరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు ఇవ్వాలని కోరారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**శాయంపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :** సోమవారం చత్రపతి శివాజీ 394 వ జయంతి వేడుకలను ఆరే సంక్షేమ సంఘం సభ్యులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షులు దుర్నాల రాజు, పాపారావు శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ భారతదేశంలో స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని చత్రపతి శివాజీ నెలకు కొలపడమే కాక మొగలు సామ్రాజ్యాన్ని ఎదిరించిన దిశాలి అని కొనియాడారు. చత్రపతి శివాజీ పట్టాభిషేకం వార్షికోత్సవాన్ని జరిగిన సందర్భాన్ని హిందూ సామ్రాజ్య దివాస్ గా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మోకిడే మహేందర్ మండల నాయకులు రవీందర్ రాజేందర్ రాజేశ్వరరావు రాజు శంకర్ సచిన్ శివ నాగేష్ కొమురయ్య పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



**శాయంపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :** మేడారం జాతర ను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి వాహన ప్రమాదాలు జరగకుండా స్థానిక ఎస్సై డి దేవేందర్ సోమవారం వారి సిబ్బందితో రోడ్డుపై మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. జాతరకు వెళ్లే ప్రజలు గ్రామాల నుండి నేషనల్ హైవే రోడ్డుకు వచ్చే వాహనాల వేగాన్ని తగ్గించుట గాను రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామన్నారు. దీంతో ప్రమాదాలను అరికట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. వాహనదారులు స్పీడ్ బ్రేకర్లను గమనించి స్పీడును తగ్గించుకొని గమ్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సాదన్, సతీష్ ఉన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 19,ప్రజాజ్యోతి:** మండలంలోని పలుగ్రామాలలో రంగాపూర్, మేదరమెట్ల, పాత ఇస్సిపేట, కొర్కిశాల, వేములపల్లిలో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవన నిర్మాణాలకు, ఇతర అభివృద్ధి కార్యాక్రమాలకు సోమవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో విద్యార్థి ప్రతిభ



**చిట్యాల( ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 19,** తెలంగాణ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో మండలంలోని జూకల్ పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి జంబుల సౌమిత్ ప్రథమ స్థానంలో ప్రతిభను సాధించినట్లు ప్రధానోపాధ్యాయులుజి కృష్ణ తెలిపారు.విద్యార్థి ఎంపికకు కృషిచేసిన సైన్స్ ఉపాధ్యాయురాలు రాధిక రాణి, ఉమాదేవి లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు మాజీ సర్పంచ్ మహేందర్, ఎంపిటిసి జంబుల తిరుపతి గ్రామ ప్రజలు అభినందించారు.

## బీజేపీ ఉపాధ్యక్షులు గా తోటా సంపత్ కుమార్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి ):** మాబాబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బిజెపి పార్టీ నన్ను నీయమించిన మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు వై వెంకటేశ్వర్లుకి రాష్ట్ర అధ్యక్షు లు కిషన్ రెడ్డి కి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి కి మాజీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రవి చంద్ర రావు కి రాజ వర్ధన్ రెడ్డి కి ధన్యవాదాలు. జిల్లా ఉపాధ్యక్షుడిగా మా నియోజకవర్గంలో అందరితో కలిసి పనిచేస్తూ ఎల్లప్పుడూ పార్టీకి విధేయుడుగా పని చేస్తానని పార్టీ ఏ పని చెప్పినా తూచా తప్పకుండా నా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.

## పంప్ ఆపరేటర్‌కు ఆర్థిక చేయుత



**చిట్యాల( ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 19,** మండలంలోని వరి కోల్ పల్లి గ్రామంలో పంపు ఆపరేటర్ గా రాజారపు భాస్కర్ పనిచేస్తున్న క్రమంలో విధి నిర్వహణలో భాగంగా గాయాల పాలు కాగా గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి 2వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలోకంచర్ల శంకర్, ఎలగొండ శేఖర్, ఎర్రబెల్లి రాజు, గొర్రె రాయమల్లు, కాశి పాక రమేష్ లు పాల్గొన్నారు

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**టేకుమట్ల ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి న్యూస్** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే సహించేది లేదు ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. మండలంలోని కలి కోటపల్లి దగ్గర్లో గల మానేరు వాగులో అక్రమ రవాణా చేస్తున్న భూపాలపల్లి మండలం వజిన పెల్లి గ్రామానికి చెందిన బాణాల రాజు అలాగే నేరేడు పల్లె గ్రామానికి చెందిన సలుపాల శ్రీనివాస్ ల రెండు ట్రాక్టర్లను పట్టుకొన్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

## కులగణనకు ఆమోదం పట్ల హర్షం



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 19( ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో కుల గణనకు ఆమోదం తెలుపుతూ తీర్మానం చేసిన సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి జనగాం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు.సోమవారం అయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుందని అదేవిధంగా త్వరలో ఏర్పాటు చేయనున్న మంత్రివర్గంలో ఎస్సీ బీసీలకు పెద్దపీట వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉప ముఖ్యమంత్రి తో పాటు మంత్రుల బీసీలకు అవకాశం ఇవ్వాలని. అత్యధిక జనాభా గల బీసీలకు సుపరిచిత స్థానం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బిజెపి ఓబీసీ మోర్చ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పైండ్ల శ్రీనివాస్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు గా పైండ్ల శ్రీనివాస్ ను నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చాజిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అదేవిధంగా ఈ పదవికి సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి రాజ వర్ధన్ రెడ్డికి, యాప సీతయ్యకు జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించడం మాజీ మంత్రి

తుంగతుర్తి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ యువజన నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్ కుమార్తె ఓణీల ఫంక్షన్ కుమారుడి పంచల వేడుక సోమవారం



సిరి ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది .ఈ వేడుకకు మాజీ మంత్రి సూర్యపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వారి వెంట పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాస్ రావు, పెండెం రామ్మూర్తి, గుగులోతు మాన్సింగ్ నాయక్, రుద్ర రామచంద్రు, పోలేపాక రామచంద్రు, కొండ రాజు, వీరబోయిన రాంబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గంలో పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)

తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్ కుమార్తె ఓణీల ఫంక్షన్, కుమారుడి పంచల వేడుక సోమవారం సిరి ఫంక్షన్



హాల్లో జరిగింది. ఈ వేడుకకు శాసనసభ్యులు మందుల సామెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.అనంతరం నూతనకల్ మండలం ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త లింగాల వెంకన్న కూతురు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, గుగులోతు మాన్సింగ్ నాయక్, పోలేపాక రామచంద్రు, రుద్ర రామచంద్రు,గానుగబండ మాజీ సర్పంచ్ జక్కుల లింగయ్య యాదవ్, కొండ,రాజు, వీరబోయిన రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గుప్పుమంటున్న గుడుంబా:

తిరుమలగిరి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో గుడుంబా గుప్పుమంటుంది. ఇదంతా తెలిసిన సంబంధిత ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బహిరంగంగా గుడుంబా అమ్మకాలు జరుగుతున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు తిరుమలగిరి మండల కేంద్రం మరియు గ్రామాలలో సుమారు 150 పైగా గుడుంబా కేంద్రాలు ఉన్నాయని స్థానికుల ద్వారా తెలిసింది మద్యం తాగడానికి స్తోమత లేని వారు గుడుంబా కేంద్రాలకు వెళ్లి తాగుతున్నట్టు తెలిసింది. లీటరుకు 100 రూపాయలు నుండి 150 వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. గుడుంబాకు బానిసై కుటుంబాలలో కలహాలు అనారోగ్యానికి గురవుతున్నారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. గుడుంబా మత్తులో రాత్రి వేళలో గొడవలు సృష్టిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో మద్యంతో దీటుగా గుడుంబా అమ్మకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో గుడుంబా తయారీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి గుడుంబా కు వాడే నల్ల బెల్లాన్ని నిషేధించింది. తెల్ల బెల్లం పై ఆంక్షలు విధించిన అయినా కొంతమంది దుకాణం దారులు హైదరాబాద్ నుండి పట్టికి బెల్లాన్ని అక్రమ మార్గాల ద్వారా పక్కనే ఉన్న జనగాం జిల్లాలోని తండాల వారికి సరఫరా చేస్తున్నారని తెలిపారు. వారు తండాలలోని వ్యవసాయ బావుల వద్ద, మరియు తండాలలోని ఇండ్ల సమీపంలో గుడుంబా కేంద్రాలను ఏర్పాటు చేసి గుడుంబా తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇలా తయారుచేసిన గుడుంబాను రాత్రి వేళలో తిరుమలగిరి మండల కేంద్రం మరియు గ్రామాలలో యదేచ్ఛగా చేరవేస్తున్నట్లు సమాచారం ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్టుగా ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు నిద్రమత్తును వదిలి గుడుంబా కేంద్రాలపై దాడులు నిర్వహించి పటిక బెల్లం అక్రమంగా రవాణా చేస్తున్న దుకాణదారులపై గుడుంబా తయారీ స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



## బాల్య మిత్రుడికి కుటుంబానికి అండగా నిలిచిన దోస్తులు గ్రామస్తులు ఫిదా

తుంగతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)

బడిలో కలిసి తనతో కలిసి చదువుకుని ఏండ్లు గడిచినా తమ మిత్రున్ని మరచిపోలేదు.. చిననాటి స్నేహితుడు ఆకస్మికంగా చనిపోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. బాల్యమిత్రుని కుటుంబాన్ని ఓదార్చి అండగా నిలిచి స్నేహానికి ఉన్న అర్థం చెప్పారు. ఆ స్నేహితులు. వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కొండగడుపుల ఉపేందర్ హైదరాబాదులో పెయింటర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల గుండెపోటుకు గురై ఆకస్మికంగా మరణించాడు.చిన్న వయసులో తండ్రిని కోల్పోయిన ఇద్దరు పిల్లలు, అతని భార్య దిక్కుతోచని స్థితిలో ఉండగా.. మేమున్నామని ముందుకు వచ్చారు ఉపేందర్ బాల్య స్నేహితులు.తమ మిత్రుని నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ₹18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....



హైదరాబాదులో మేము జీవనోపాధి కోసం పనిచేస్తున్న క్రమంలో మాకు ఏ ఆపద వచ్చిన ఆర్థికంగా ఆదుకొని మాకు అండగా నిలిచారన్నారు.అలాంటిది నేడు ఉపేందర్ మా మధ్య లేకపోవడం ఆ కుటుంబంతోపాటు మాకు ఎంతో తీరని లోటు అని అన్నారు.తమలో ఒకరైన ఉపేందర్ కుటుంబానికి సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.అతనితో గడిపిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మిత్రులు వెంపటి ఉపేందర్, శ్రీనివాస్, రాములు, యాకయ్య, సిద్దయ్య, వెంకన్న, సైదులు, అశోక్, నవీన్, మహేందర్, దిలీప్, మురళి, ముత్తయ్య తదితరులున్నారు.

## తీసర్పంచుల అవినీతికి? సహకరించింది

### మండల పరిషత్ అధికారులా లేక పంచాయతీరాజ్ ఏఈ నా!

### సర్పంచులపై చర్యలు సరే అధికారులపై చర్యలు ఏవి!

మఠంపల్లి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మఠంపల్లి,పెదవీడు,మట్టపల్లి, భీల్యా నాయక్ తండా,పెదవీడు గ్రామాలలో మాజీ సర్పంచులు అవినీతి పాల్పడినట్లు కొందరి ఫిర్యాదు మేరకు ఆయా గ్రామ పంచాయతీల రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.కానీ సర్పంచ్ల అవినీతికి సహకరించిన మండల పరిషత్ అధికారులపై జిల్లా ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని,మండలంలో ప్రధాన చర్చనీశయంగా మారింది.ప్రతి నెల గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉండటమేనా దీనికి కారణం మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీలను సందర్శించినట్లుగా వాహన చార్జీలు బిల్లులు చేయించుకొని తమ జేబులు నింపుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇందుకు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు కూడా వారి వంతుగా సహాయ సహకారాలు అందించినట్లు




సమాచారం చేయని పనులకు చేసినట్లుగా ఎంబిలు సృష్టించినట్లు పంచాయత్ రాజ్ ఏఈ పై జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు రికార్డులు సరిగా లేవని సాకుతో మఠంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పై వేటు వేసిన జిల్లా కలెక్టర్ రికార్డు స్వాధీనం చేసుకున్న మరికొన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులపై, పంచాయతీరాజ్ ఏఈ పై ఎందుకు చర్యలు తీసుకోలేదు.ఇది రాజకీయ కక్ష నా లేక శాఖా పరమైన చర్యల అనేది స్పష్టంగా లేకపోవడంతో ప్రభుత్వం తీరుపై ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీరాజ్ ఏఈ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై మండల స్థాయి అధికారుల వివరణ కోరగా అట్టి విషయం జిల్లా స్థాయి అధికారి పరిధిలో ఉన్నది అని మాకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు.

## ఓ లింగా..ఓలింగా..నామస్మరణంతో మారుమ్రోగిన ముప్పారం గంగమ్మతల్లి జాతర

నిడమనూరు,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి):

ఓలింగా..ఓలింగా..నామస్మరణంతో తుమ్మడం గ్రామంలో గంగమ్మతల్లి జాతర యాదవులకు డోలు..చప్పుట్లుతో మారుమ్రోగింది.గంగమ్మ తల్లి జాతరకు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.యాదవుల ఇష్టదైవమైన గంగమ్మతల్లి పండుగను నిడమనూరు మండలం తుమ్మడంలో ఐదేళ్లకోసారి ఘనంగా నిర్వహిస్తారు. ఈసందర్భంగా తుమ్మడం గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గంగమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యాదవ్ పెద్దలు గంగమ్మతల్లి జాతరకు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి హాజరై గంగమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతు గత 10ఏళ్ల క్రితం గంగమ్మతల్లి గుడిని నిర్మించారు.గతంలో వరుసగా ఐదేళ్లుగా గంగమ్మతల్లి పండుగను యాదవులు ఘనంగా జరుపుకున్నాము.ఫిబ్రవరి 18ఆదివారం రాత్రి 10గంటల తర్వాత తుమ్మడం యాదవుల సంఘంలో మొదట పెద్దగొల్ల ,చారిగొల్ల ,పూజగొల్ల , కట్టారి(హసరం)ఇంటి ఆడపచ్చులతో పాటు గ్రామంలో ఉన్న యాదవుల ఆడపడ్చులందరు కలిసి గంగమ్మతల్లి మందగంపలు, బోనాలతో గంగమ్మతల్లి ఆలయం వద్దకు గంపలు,బోనాలతో తరలివెళ్లారు.సోమవారం ఉదయం 04గంటలకు యాదవులు ఇంటి ఆడపడుచులు బజ్జపాల,బలివాట నిర్వహించారు.అనంతరం తరలించిన తెల్లవారు జామున 05గంటలకు



మందగంపల బోనాలతో పాటు ఆగమంచమ్మ బోనాలు ,గంగమ్మతల్లికి బోనాలను గంగమ్మతల్లి జాతరకు యాదవులు ఓలింగా ...ఓలింగా డోలు చప్పుడ్లతో గంగమ్మ తల్లికి సమర్పించారు.తుమ్మడం గ్రామంలో 100గంపలు అమ్మవారి బోనాల సమర్పించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.అనంతరం ఉదయం 11గంటలకు యాదవుల కులపెద్దలు మొదట జంతువులను బలిచి ఇచ్చి గంగమ్మతల్లికి అమ్మవారి మొక్కులను తీర్చుకుంటారు.ఈసందర్భంగా యాదవుల ఇష్టదైవమైన గంగమ్మతల్లి పండుగకు సుమారు 50 నుంచి 100జంతువులను అమ్మవారికి బలి ఇచ్చి యాదవులు, భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. తుమ్మడం గ్రామంలో గంగమ్మతల్లి జాతరకు 30వేల మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నట్లు పలువురు తెలిపారు. ఈసందర్భంగా తు గ్రామంలో గంగమ్మతల్లి జాతర సందర్భంగా గ్రామంలో ఐదేళ్లకోసారి జరుపుకునే గంగపండగను యాదవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యడవల్లి వల్లభ్ రెడ్డి , వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం,మాజీ సర్పంచ్ కూకుట్ల యాదగిరి, , నర్సింగ్ విజయ్ కుమార్, జెడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి, పిసిసి డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య, నిడమనూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి,కుకుంట్ల యాదగిరి ,మాజీ ఎంపిటిసి శ్రీను, ఎడవల్లి నరేంద్రరెడ్డి, దుర్గా ప్రసాద్,వివేక్, వంశీ,ఎంపీటీసీ పెద్ద మామ యాదయ్య, మాజీ ఎంపిటిసి శ్రీను,గ్రామపార్టీఅధ్యక్షులు ,మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు , తదితరులు,పాల్గొన్నారు.

## సామాన్యునికి అందని ఇసుక

**గతంలో లారీలకు లేని చట్టాలు సామాన్యునికేనా:**

**పలు నిర్మాణ దశల్లో ఆగిన గృహ నిర్మాణాలు:**

**ఇసుక గతంలో ట్రాక్టర్1500 నేడు 4000 :**

**పట్టించుకోని పాలకపక్షం సామాన్యునిపై పెనుబారం:**

**తూతు మంత్రంగా తాసిల్దార్ పర్మిషన్లు:**

తిరుమలగిరి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో ఇసుక బంగారం అయింది. సామాన్యులకు దొరకడం గగనమైంది. ఇసుక కొరత ఏర్పడడంతో సామాన్యులకు గృహ నిర్మాణంలో ఇబ్బందులు తప్పడం లేదు. మండల కేంద్రంలో ఇసుకరీచులున్న సామాన్యునికి ఇసుక దొరకడం కష్టమైంది. వ్యాపార వాయిద్యం పరంగా దినదిన అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు నిర్మాణాలకు ఇసుక కొరత మూలంగా ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. ఇంటి నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేస్తున్నామని పలువురు గృహ నిర్మాణ యజమానులు విచార వ్యక్తం చేస్తున్నారు దీని మూలంగా ఎంతోమంది దినసారీ కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు గతంలో ట్రాక్టర్ల ద్వారా తరలించేసిన మీద ఆధారపడి తాము ఇల్లు నిర్మించుకుంటున్నామని నేడు నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ల ద్వారా ఇసుక రావలెను నిలిపివేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు తెలిపారు తాము లక్షలాది రూపాయలు పెట్టి ఇంటి నిర్మించుకోవాలని అనుకున్నా ఇసుక కొరతతో ఇల్లు నిర్మాణం వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. గతంలో ఇసుక వాగుల నుండి లారీలకొద్ది ఇసుక తరలించినప్పుడు లేని చట్టాలు నేడు సామాన్యుడు నిర్మించుకునే ఇంటి నిర్మాణానికి ఎందుకు అని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని స్పష్టమైన సాండ్ టాక్స్ విధానాన్ని తీసుకొచ్చి గృహ నిర్మాణం కోసం వెంటనే అనుమతిచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని పలువురు గృహ నిర్మాణదారులు కోరుకుంటున్నారు. మిగతా జిల్లాల మాదిరిగానే సూర్యాపేట జిల్లాకు సాండ్



టాక్స్ విధానం అమలు చేయాలని ప్రజలు ట్రాక్టర్ యజమానులు కోరుకుంటున్నారు సాండ్ టాక్స్ విధానం మూలంగా ప్రభుత్వ వనరులు కూడా మెరుగుపడే అవకాశం ఉంటుంది అని. సాండ్ టాక్స్ విధానంతో ఇంటి నిర్మాణ యాజమాన్యులు మన ఇసుక వాహన%శీ% అనే ప్రత్యేక యాప్ ద్వారా ఆన్లైన్ లో ఇంటి వద్ద ఇసుక బుకింగ్ చేసుకునే సదుపాయం అందుబాటులో ఉంటుంది కావున సూర్యాపేట జిల్లా



కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ విధానాన్ని అమలు చేయాలని పలువురు ఇంటి నిర్మాణ ట్రాక్టర్ యజమానులు కోరుకుంటున్నారు

## నూతన తహసిల్దార్ గా రమణారెడ్డి బాధ్యత స్వీకరణ

తుంగతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండల నూతన తహసిల్దార్ గా చామల రమణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుమలగిరి మండలంలో



తాహసిల్దార్ గా పనిచేసి బదిలీల్లో భాగంగా తుంగతుర్తి కి వచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్,కార్యాలయ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రమణారెడ్డి మాట్లాడుతూ... తుంగతుర్తి ప్రజలకు సేవలు అందించేందుకుముందుంటానని అన్నారు. ప్రజల సమస్యలు అవసరాలు అనుగుణంగా పనిచేస్తానన్నారు.

## కుటుంబానికి ఎమ్మెల్యే మందుల ఆర్థిక సహాయం

తుంగతుర్తి,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)

నూతనకల్ మండల పరిధిలోని దిర్శన పెళ్లి గ్రామానికి చెందిన బాదావత్ రమేష్ ఇటీవల మృతి చెందగా సోమవారం ఎమ్మెల్యే మందుల



సామెల్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరత తీరేది ఎలా ?

నేరేడుచర్ల, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)

నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామంలో బావులు బోరు ఎండిపోవటం వల్ల నీటి సమస్య విపరీతంగా పెరిగిపోయింది ఈ వేసవి కాలంలో నీళ్ల కోసం ప్రజలు చాలా ఇబ్బందులు



ఎదుర్కోవాల్సి వస్తుంది. అని దీనికి దీటుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహీం, మండలప్రధాన కార్యదర్శి పెద్దపంగా అజయ్ ,కాంగ్రెస్ అధ్యక్షుడు బుజ్జయ్య ,వార్డు నెంబరు నహీముద్దీన్ లీకేజీ పైపులను ప్రోప్లైన్ సహాయంతో త్రవ్వి లీకేజీలను అరికట్టారు ప్రజలకు ఎండాకాలంలో ఎటువంటి నీటి కొడతా రాకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామంలో ఎవరికి నీటి కొరత లేకుండా చూస్తామని అన్నారు.


## పోలీస్ గ్రీవెన్స్ డే

- **గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ ఎస్పి రాములు నాయక్**

నల్లగొండ పిబ్రవరి 19(ప్రజాజ్యోతి ):

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## దేశభక్తికి, ధీరత్వానికి
# మారుపేరు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్

– ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**రుద్రూర్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలాలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణం నుండి ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. మొఘలుల సామ్రాజ్యాన్ని ఎదిరించి భారతదేశంలో మరాఠ సామ్రాజ్యాన్ని స్థాపించి హైందవ జాతి సూరిడు, భరతమాత ముద్దు బిడ్డ, ధైర్యానికి, దేశభక్తికి, ధీరత్వానికి మారుపేరు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ విండో చైర్మన్ పత్తి రాము, విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రశాంత్ గౌడ్, అనీల్, గణేష్, వినోద్, శ్రీను స్వామి, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ దుర్గవైన్స్‌కు పర్మిట్ రూమ్ ఎక్కడ..?

– మద్యానికి బానిసైన మందు ప్రియ ఆందోళన..! – ఇందల్వాయి కానిస్టేబుల్ల ఓవర్ యాక్షన్..!

– ఫోటో కొట్టు ఫైన్ కట్టు అనే శబదంగా విధుల నిర్వహణ

– ఫోన్లు కూడా తీసుకుంటారట..! – డ్రంక్ అండ్ డ్రైవ్ గుడి ప్రాంగణాల్లో కూడా చేయొచ్చా..?

– ఇలాగే పేద ప్రజలపై కాకి జులుం చూపిస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు

– నేరాలు చేసే బడా నాయకులను వదిలి, పేద ప్రజలపై పోలీసులకు జులుం



**ప్రజా జ్యోతి ఇందల్వాయి ఫిబ్రవరి 18** మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ లో కాకిల జులుం పేదవారికి ముప్పుగా మారింది. కానిస్టేబుల్ లకు ఇష్టం వచ్చినట్లుగా విధులు నిర్వహిస్తున్నారని మద్యానికి బానిసైనా మద్యం ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి గ్రామంలో విజయ దుర్గ వైన్స్ కు పర్మిట్ రూమ్ ఎక్కడ అని మద్యం ప్రియులు ముక్కున వేలేసుకుంటున్నారు. దీనినే ఆసరాగా తీసుకొని ఇందల్వాయి పోలీసులు పేద,మధ్యతరగతి వారు అప్పుడప్పుడు ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో మద్యం సేవిస్తుంటామని తెలుపుతున్నారు. ప్రొద్దున లేచి కాయ కష్టం చేసి, ఒళ్ళు అలసిపోయి ఒక 'కోటర్"తాగుదామని వస్తే ఒక పెగ్గు గ్లాసులో పడిందో లేదో అప్పుడే పోలీసులు బైకులపై,వాహనంపై వచ్చి రాగానే ఫటాఫట్ ఫోటోలు తీరుస్తారు. జేబులో నుండి ఫోన్లు లాక్కుంటారు. పైగా వారితో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని వారు వాపోతున్నారు. మీరు ఎక్కువగా మాట్లాడితే ఈ లాఠీలతో మిమ్మల్ని కొట్టుకుంటూ తీసుకెళ్లవలసి వస్తుందని బెదిరింపులు చేస్తున్నారన్నారు. దీంతో మద్యం ప్రియులు గుడి ప్రాంగణంలో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవచ్చా అని చర్చించుకుంటున్నారు. దుర్గా వైన్స్ నడి ఊర్లో చుట్టుపక్కల నివసిస్తున్న కుటుంబాలు ఇంట్లో నుండి బయటకు వెళ్లామంటే సిగ్గుతో వెళ్లలేని పరిస్థితి ఎందుకంటే మద్యం ప్రియులు మద్యం సేవిస్తూ దుర్గా వైన్స్ చుట్టుపక్కల టాయిలెట్లు లేనందువలన ఎక్కడపడితే అక్కడ వాళ్లు మూత్ర విసర్జన కోసం వెళ్లడం సిగ్గుచేటు అని అక్కడి మహిళలు కుటుంబ సభ్యులు పడుతున్న స్థితిగతులు ఇంట్లో నుండి బయటికి వెళ్లి సరుకులు తెచ్చుకుందామంటే కూడా వెళ్లలేని పరిస్థితి అక్కడ నివసిస్తున్న కుటుంబాలు చుట్టుపక్కల మద్యం సేవిస్తున్న వారితో ఎన్నో సందర్భాల్లో గొడవలు పెట్టుకున్న సందర్భాలు లేకపోలేదు మరి ఈ వైన్స్ నడి ఊర్లో పెట్టడం ఎంతవరకు సబబు అని సామాన్య ప్రజల ప్రశ్న.మరోక పక్క ఒక వ్యక్తి మద్యం సేవించకపోయిన ఆ ప్రదేశంలో కనిపించిన ఆయనకు ఫైన్ కు అర్హుడేనని అన్నట్లు వారి పట్ల కూడా ఓవర్ యాక్షన్ చేస్తూ బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వైన్స్ కి పర్మిట్ రూమ్ లేనప్పుడు వైన్స్ నిర్వహించడానికి అనుమతులు అక్కరలేదా...అని మాత్రం ఆ ఒకటి అవసరం లేదు, టానాలో పెద్ద ఎత్తున అన్యాయాలు చేస్తూ నేరాలు–ఘోరాలు చేసిన వారిపైన కేసులు ఉండవు.ఎందుకో మరి ఎవరికోసమో మరి తాయిలలా కోసమేనా..ఒక వైన్స్ ప్రక్కనే గుల్బారం కల్లు దొరకడంతో కార్మికులు, లేబర్,మధ్యతరగతి వారు వచ్చి మద్యం సేవిస్తుంటారాని తెలుపుతున్నారు. ఇప్పటికైనా మా పేద వారి పైన కాకిల జులుం చూపించకుండా..విజయ దుర్గా వైన్స్ కు పర్మిట్ రూమ్ పెట్టేవరకు షాప్ బంద్ పెట్టించి శభాష్ ఇందల్వాయి పోలీసులు అని అనిపించుకోవాలని అన్నారు. చివరికి ఏం జరుగుతుందో చూడాల్సిందే ఇప్పటికైనా మద్యం ప్రియులకు విముక్తి కలుగుతుందో లేదో వేచి చూడాలి మరి.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19 :** రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు బోర్గం నీలా గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి మరియు చిత్రపటానికి పూలమాలలు వేసి 392 జయంతి వేడుకలను నిర్వహించారు. బోర్గంలో జండా ఆవిష్కరణ చేపట్టి ఛత్రపతి శివాజీ విగ్రహానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్ పూలమ వేశారు. హిందువులపై జరిగిన అరాచకాలను అణగదొక్కేందుకు శివాజీ మహారాజ్ ఎన్నో యుద్ధాలను చేసి, హిందువుల మనోభావాలను దెబ్బతీయకుండా కాపాడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, బిజెపి మండల కార్యదర్శి ఇర్ల రాజు, రమేష్, చుక్క రాజు, శ్రీనివాస్, సంతోష్, క్రాంతి, సతీష్, శ్రీనివాస్, సాయిలు, శ్రావణ్ యువకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల అందజేత



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19 :** విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఆలోచనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ చేపట్టే కార్యక్రమం హర్షనీయమని వైస్ ఎంపీపీ క్యాతం యోగేష్ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని నీలా ప్రైమరీ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను అందించినట్లు ఆయన తెలిపారు. పాఠశాలకు ఓఎన్జిసి ద్వారా సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎడ్యుకేషనల్ డెస్క్ తో కూడినటువంటి బ్యాగులను ప్రధానమంత్రి తో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గారు మాట్లాడి విద్యార్థులకు అందించడం అర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ యువకులు రవి, శివకుమార్, ఆంజనేయులు, కిషన్, అశోక్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం
# జాయింట్ సెక్రెటరీగా సంకి రతన్ కుమార్

**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి** సమాచార హక్కు చట్టం కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ గా ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన సంకి రతన్ కుమార్ నియామకం అయ్యారు.కామారెడ్డి జిల్లా కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర డైరెక్టట్ యం.ఎ సలీమ్ సోమవారం సంకి రతన్ కుమార్ కు నియామక పత్రం అందజేశారు. అనంతరం రతన్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను,నా బాధ్యతగా సక్రమంగా నిర్వహిస్తాను అని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కలిపిస్తానని అవినీతి ఎక్కడ ఉంటే అక్కడ సమాచార హక్కు చట్టం ఉంటుందని ప్రజలకు తెలిసే విధంగా పనిచేస్తానాని అన్నారు.సమాచార హక్కు చట్టం కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ గా నియమించిన రాష్ట్ర డైరెక్టర్ యం.ఏ సలీమ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# రక్తదానం చేసిన పురోహితుడు శరత్ పంతులు

– జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకుడు బోనగిరి శివ కుమార్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19.** కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న భిక్నూర్ మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన డయాలసిస్ పేషంట్ రంగాచారి కి కోద్ది మందిలో ఉండే ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి ప్రముఖ పురోహితుడు శరత్ పంతులు సహకారంతో వారికి కావలసిన ఓ నెగిటివ్ రక్తం సకాలంలో అందచేసి జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ.. ఇప్పుడు ఉన్న బిజీ షెడ్యూల్లో శరత్ పంతులు ముందుకు వచ్చి రక్తదానం చేసి పంతుళ్ళకు ఆదర్శంగా నిలిచారు,అదే విధంగా యువకులు రక్తదానానికి ముందుకు వచ్చి ఎదుటివారి ప్రాణాలను కాపాడే భాధ్యత ప్రతి పౌరుడిది అనీ తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతను జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్, మ్యాన రంజిత్ కుమార్ అభినందించారు.



# చత్రపతి శివాజీ యొక్క ఆలోచన విధానాన్ని కొనసాగిద్దాం..

– కులం మతం లేని సమ సమాజాన్ని నిర్మిద్దాం..

– బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19.** భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమసమాజ నిర్మాణానికి చత్రపతి శివాజీ మహారాజ్ కృషి చేశారన్నారు. తన రాజ్యంలో కులం,మతం భేదం లేకుండా అందరూ సమానులే అని స్వేచ్ఛ సమానత్వగా జీవించారని అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ శూద్రుడు అనే కారణంతో తన పట్టాభిషేకానికి ఆదిపత్య కులాలు అడ్డుకోవడంతో తను భారీ మూల్యాన్ని చెల్లించి రాజుగా పట్టాభిషేకం చేశారన్నారు.కానీ ఏనాడు అధైర్య పడకుండా తన రాజ్యంలో ప్రజలకు సమస్యలు రాకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా పరిపాలన చేశారు. శివాజీ స్ఫూర్తితో కులం మతం లేని సమసమాజ నిర్మాణాన్ని నిర్మించుకుందామని అన్నారు.నేడు మనువాదులు శివాజీ చరిత్రను అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు. భారతదేశంలో కుల వ్యవస్థకు మనువాద బ్రాహ్మణీయ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని అధ్యయనం చేస్తూ ,సమాజం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలపై ప్రతి విద్యార్థి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అందరికీ ఉచిత విద్య, వైద్యం,ఉపాధి అందే విధంగా శివాజీ స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుల్లెట్,యశ్వంత్,జిల్లా నాయకులు అజయ్, శ్రవణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కార మార్గం చూపాలి

– అదనపు కలెక్టర్ చంద్రమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 9.** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 65 ఫిర్యాదులు స్వీకరించారు.ఇందులో ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి 10 వినతులు రాగ, రెవెన్యూయె శాఖకు సంబంధించి 27, పొలిసు , పంచాయత్ రాజ్, శాఖకు సంబంధించి 5 ఫిర్యాదుల చొప్పయినా, ఉపాధి శాఖకు సంబంచించి 6 వినతులు వచ్చాయి. అదేవిధంగా మునిసిపాలిటీ, ఆర్టీసీ,డిఆర్ డిఓ విభాగాలకు సంబంచిని రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, లీడ్ బ్యాంక్, జిల్లా పరిషద్, గిరిజన సంక్షామానికి సంబంచిని ఒక్కొక్క వినతులు వచాయని, వాటిని సంబంధిత శాఖలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకోర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన వినతులుపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, తీసుకున్న చర్యలపై ఫిర్యాదీదారులకు సమాచారమిస్తూ ప్రజావాణి వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ చందర్, డిఆర్ డిఓ పద్మజ రాణి, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## అంబంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**రుద్రూర్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** భరత మాత ముద్దు బిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామ%శీ%లో గల హనుమాన్ మందిరం వద్ద శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 392 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ ధళ్ కార్యకర్తలు కుర్లెప్ గంగాధర్, ఇందుర్ సాయి తేజ, సంకేత్, తరుణ్, బడే రాము, సుందర్, చైతన్య, గండు గోపి, శానం బాలాజీ, కమ్మరి రవి, పట్టెపు రాములు, శానం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలి

– ఎంపిడివో సురేష్ బాబు



**రుద్రూర్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** సమీపిస్తున్న ఎండల దృష్ట్యా మొక్కలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని మండల ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు. సోమవారం రుద్రూర్ మండలంలోని రాయకూర్ క్యాంప్ గ్రామంలో గల పంచాయతీ కార్యాలయాన్ని ఎంపిడివో సురేష్ బాబు సందర్శించారు. పంచాయతీ కార్యాలయంలోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ స్థితిగతులను నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ.. ప్రారంభమవుతున్న ఎండల దృష్ట్యా మొక్కలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి మొక్కను కాపాడాలని అన్నారు. ఆయన వెంట కార్యదర్శి, మాజీ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19.** తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ తన 16 ఏటని ఒక యుద్ధంలో పాల్గొని అందులో విజయం సాధించిన ఘనత చత్రపతి శివాజీ ఆరోజు మొదలైన విజయం పరపర కొన్ని శతాబ్దాల పాటు కొనసాగింది ముఖ్యంగా స్వతంత్ర పాలన జాతీయ భావాలు దేశభక్తి ఇతర మతాలను గౌరవించడం మహిళల పట్ల గౌరవంగా ఉండటం వంటి విషయాలు నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది యుద్ధ భూమిలో ఆయన చతురత నేర్పరితనం ఇప్పటి కూడా కథకథలుగా చెప్పుకుంటారు ముఖ్యంగా గెరిల్లాయుద్ధాన్ని ప్రపంచానికి ప్రచారం చేసిన గొప్ప వ్యక్తి ఆ రోజుల్లో యుద్ధం జరిగే సమయాలలో గెరిల్లా యుద్ధం ద్వారా శత్రువులను జయించి ఎన్నో విజయాలు తన సొంతం చేసుకున్నారు ముఖ్యంగా మొగలాలపై ఎన్నో విజయాలు సాధించి స్వతంత్ర పాలన నినాదాన్ని చాటిన వ్యక్తిఇలాంటి మహోన్నత వ్యక్తి దేశభక్తి జాతీయ భావాలు స్వయం పాలన ఇతర మతాల పట్ల గౌరవంగా వ్యవహరించడం గొప్ప ఆశయగల వ్యక్తి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత మెలగాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు పూల్ సింగ్ రాజు వినయ్ బీసీ సంఘం నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



జహీరాబాద్, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ పట్టణ పరిధి లోని రాంనగర్ కాలనీలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు మరాఠా యోధుడు మోగల్ సామ్రాజ్యాన్ని ఎదురించి చత్రపటిగా కీర్తి గడించిన భారత ముద్దు బిడ్డ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ హైందవ జాతి రక్షణే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడు ధర్మ రక్షణే ధ్యానంగా తపించిన ధర్మవీరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రవి, కాంగ్రెస్ నాయకుడు మ్యాకల రాములు, బిజెపి కార్యకర్తలు దిగంబర్, ప్రవీణ్, రాజు, దశరథ్, అంజిరెడ్డి, కాశీరం, కృష్ణా, ఈశ్వర్, దుర్గయ్య, శివ, నర్సిములు, వెంకటేష్, శ్రీకాంత్, టి.కృష్ణా, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణ నివారణకు టీం నియామకం

* తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి

మనోహరాబాద్,ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి ) అక్రమ మట్టి రవాణా నిర్మూలనకు మనోహరాబాద్ మండల స్థాయిలో ప్రత్యేక విజిలెన్స్ టీం ను సోమవారం, నియమించినట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్, నీటిపారుదల ఎస్ఈ ఆదేశాల మేరకు అక్రమంగా మండలంలోని ఆయా గ్రామాలలో చెరువులు, కుంటలు, కాలువల నుండి అక్రమ మట్టి తరలింపును అరికట్టుటకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు మండల పరిధిలో ఎప్పటికప్పుడు అలెర్ట్ గా ఉంటూ అక్రమ మట్టి తరలింపు ను నిర్మూలనకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

* వేణు గోపాల్ రెడ్డి



ఝరాసంగం, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్) మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం బర్దిపూర్ గ్రామానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన రూ.8 లక్షల వ్యాయంతో సీసీ రోడ్డు పనులను గ్రామస్తులతో కలిసి వారు ప్రారంభించారు. మండలము లోని 33 గ్రామ పంచాయతీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1.60 కోట్లు నిధుల మంజూరై నట్లు వివరించారు. ప్రతి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట ఆశన్న, సిద్దు పాటిల్, కోట వెంకన్న, ఉస్మాన్, మల్లయ్య స్వామి, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో,ఎస్ఐలను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19: మండలనికి నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ రంజిత్ రెడ్డి లను సోమవారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం చేయాలని అధికారుకను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ ,మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు చిలుముల దుర్గా రెడ్డి ,కాలేరు శివ ఆంజనేయులు, అమర్ సింగ్ రాథోడ్, నాయకులు కాంతారావు, శ్యాం సుందర్రావు కిషోర్ గౌడ్ ,నాయి కోటి లింగం నరహరి ,శ్రీనివాస్, రాజు యాదుల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన ఎంపీడీవోకు ఘన సన్మానం

జహీరాబాద్, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ కోహిర్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీడీఓ లను బదిలీ చేస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో భాగంగా కోహిర్ ఎంపీడీఓగా సోమవారం ఎన్.భారతి నూతన ఎంపీడపదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపిడివో కు సంగారెడ్డి జిల్లా పొలిటికల్ పవర్ స్టాపర్ రవి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్.భారతి మాట్లాడుతూ... మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ పథకాల్లో సంక్షేమ పథకాలో ప్రజలకు చేర వేయడంలో సహకరించాలని, మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి మనమందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు.



# వరిపైర్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

-ఏ ఓ నాగేందర్ రెడ్డి



మర్కూక్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి )మర్కుక్ మండలంలోని పలు గ్రామాలలో వరిపైర్లను మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. మోగి పురుగు నివారణకు రైతు సోదరులు నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ 6 కిలోలు గులికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలి. వరిపైర్లు గంధక దుష్ప్రభావం వలన తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు.వానాకాలం మరియు వేసంగిలో ఒకే పొలంలో సంవత్సరాలు తరబడి వరి సాగుచేయడం వలన వరిలో ''సల్ఫైడ్'' దుష్ప్రభావాన్ని గమనిస్తాము. ''సల్ఫైడ్'' దుష్ప్రభావం వలన 30-50 శాతం వరకు పంట దిగుబడి నష్టపోవడం జరుగుతుంది. ఇనుము ధాతువు లోపం ఉండే పొలాల్లో అలాగే బరువు నేలల్లో సల్ఫైడ్ కలిగిన 20-20-0-13 లాంటి కాంప్లెక్సులను అధికంగా వాడటం లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫెట్ని గాని లేదా అమ్మోనియం ''సల్ఫైడ్''ని గాని ఎక్కువగా వాడటం వలన ఈ ''సల్ఫైడ్'' దుష్ప్రభావాన్ని పొలంలో గమనించవచ్చు.అలాగే సాధారణంగా చెరువుల క్రింద పొలాల్లో, కాలువల కింద నీటి పారుదల ఎల్లప్పుడూ ఉండే పొలాల్లో ''సల్ఫైడ్'' దుష్ప్రభావాన్ని ఎక్కువగా గమనిస్తాము. ఈ ''సల్ఫైడ్'' దుష్ప్రభావం వలన వరి నేలల్లో, పంట మధ్యకాలంలో అక్కడక్కడ గుంపులు గుంపులుగా బాగా పెరిగిన పంట మొత్తము పసుపు వర్ణములోకి మారి ఎదుగుదల క్షీణిస్తుంది. పొలంలోకి దిగి గమనించినట్లయితే మట్టి మెత్తగా ఉండి కాలు చాలా లోతుగా దిగబడిపోతుంది. అలాగే మట్టి నుంచి కుళ్ళిన వాసనను మనం గమనిస్తాము. పొలంలో నడుస్తున్నప్పుడు బుడగల రూపంలో గాలి బయటికి రావడం చూస్తాము. నేల నుంచి దుర్గంధపు వాసన మరియు మొక్కను వేర్లతో సహా బయటికి తీసినప్పుడు కూలిపోయిన గుడ్ల వాసన వస్తుంది. వేర్లు పూర్తిగా నల్లగా మారి జీవము లేక కుళ్ళిన వాసన వస్తుంది.దీని దుష్ప్రభావం నివారణకు పైరు వేయటానికి మడిని తయారు చేయుటకు ముందు ఇటువంటి ప్రాంతాల్లో 1-2 బండ్ల ఎర్రమట్టిని వేసి బాగా కలియబెట్టి ఆరబెట్టడం, భూమిని ఎత్తు చేయటం చేయాలి. పొలంలో ఎత్తు వంపులు లేకుండా సమానంగా ఉండే విధంగా పొలాన్ని తయారు చేసుకోవాలి.

నీరు ఎక్కువగా నిలువ ఉంటే ఈ ''సల్ఫైడ్'' దుష్ప్రభావం గమనిస్తాం. పంట కాలంలో దుష్ప్రభావం కనిపించినప్పుడు మొక్క వేర్లకు తగిన గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసి పంటను ఆరబెట్టాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెట్టెలు వచ్చే వరకు ఆరగట్టి అప్పుడప్పుడు మళ్ళీ నీరు అందివ్వాలి. అమ్మోనియం ''సల్ఫైడ్'' వంటి ఎరువులను ఇలాంటి పొలాల్లో వాడరాదు. లీటర్ నీటికి ప్రోపినెబ్ 3గ్రాములు లేదా 2 గ్రా కార్బెండజిమ్ మరియు మంకోజెబ్ మరియు 10 గ్రా 19.19.19 మరియు 3గ్రా ఫార్ములా 4 మిశ్రమాన్ని కలిపి పిచికారి చేయాలి. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీ కాంత్, విష్ణు వర్ధన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు కొండంత అండ



* కేసీఆర్ హయాంలో ప్రజాకర్షణ పథకాలు
* దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక/ రాయపోల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ): కరువు కటకాలకు నిలయమైన తెలంగాణ లో కరువును దూరం చేయడానికే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.దుబ్బాకలోని కోమటిరెడ్డి రజనీకర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో దుబ్బాక, అక్బర్ పేట- భూంపల్లి, తొగుట మండలాలకు సంబంధించిన 154 కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు కరువు కాటకాలతో తెలంగాణ ప్రాంతంలో రైతులు అష్ట కష్టాల పాలయ్యారన్నారు. తెలంగాణ మంచి చెడులను తెలిసిన వ్యక్తి గా కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాళేశ్వరం మూలంగానే మన మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులకు, కూడవెల్లి, హల్దీ వాగులోకి, నీళ్లు వొచ్చిన విషయం మరు వరాదన్నారు.నేడు అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి, పాత ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పని కట్టుకున్నారన్నారు .ఎవరెన్ని కుట్రలు చేసినా, దుష్ప్రచారం చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ను దూరం చేయలేరన్నారు. ఎమ్మెల్యే కు నిధులు ఇవ్వని ప్రభుత్వం, ఓడిపోయిన వారికి నిధులు ఇస్తున్నారని, నిధులు ఇస్తే వ్యతిరేకిస్త లేమని, గతంలో నిలిచిపోయిన కాలువ పనులను, రైతుల సమస్యలను, విద్యుత్ సమస్యలను పూర్తి చేయాలన్నారు. విద్యుత్ శాఖలో పైసా పనులు అవుతలేవని, ధర్నా చేస్తేనే మల్లన్న సాగర్ నీటిని విడుదల చేసే పరిస్థితి నెలకొందన్నారు. రాయపోల్, దౌల్తాబాద్, తొగుట, దుబ్బాక, మిరుదొడ్డి, చేగుంట ప్రాంతంలో పంటలు ఎండిపోతున్నాయని, ఉప్పరపల్లి, రామయంపేట కాలువ ద్వారా నీటిని విడుదల చేసి అదుకోవాలన్నారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటలపై అడవి పందుల దాడి

* దాడివల్ల భారీ నష్టం
* తమను ఆదుకోవాలని రైతు
* పరిశీలించిన ఏవో వెంకటేశ్వర్



జహీరాబాద్ ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ ) ఝరాసంగం మండల్ కుప్పానగర్ గ్రామంలో అడవి పందులు పంటలపై దాడి చేస్తూ రైతులకు కంటిమీద కొనుక్కునే కుండా చేస్తున్నాయి, సోమవారం మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్ మొక్కలను పరిశీలించారు. చంద్రమ్మ దాదాపు ఐదు ఎకరాల పొలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్నారు. ఎకరాకు 57 మొక్కల చొప్పున సుమారు 285 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. గత రెండు మూడు రోజుల నుండి అడవి పందులు దాడి వలన ఆయిల్ ఫామ్ సుమారు 70 మొక్కలను పూర్తిగా నాశనం చేశాయని మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అడవి పందులు దాడి వలన ఇపుడు మొక్కలను కొనడానికి ఇద్దరు ఖర్చులు కలిపి సుమారు రూ.30,000 వరకు అవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి పందుల నుండి రక్షణ కోసం రూ.20,000 ఖర్చు పెట్టి చుట్టూ సోలార్, శబ్దం కోసం రెండు మైకులు ఒక్కొక్క మైక్ సుమారు రూ. (1000 × 2 = 2000), పెట్టి తీసుకొచ్చిన ప్రయాణం లేకుండా పోయింది అన్నారు. వారికి జిల్లా, మండల్ అర్టికల్చర్ అధికారులు, జంతు సంరక్షణ అధికారులు, అడవి పందుల నుండి రక్షణ కల్పించి, తమని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# వరిలో గంధక దుష్ప్రభావ నివారణ చర్యలు పాటించాలి

*ఏఈఓ ప్రశాంత్



రాయపోల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): వరిపైర్లు గంధక దుష్ప్రభావం వలన తీవ్రంగా నష్టపోతున్నారని ఏ ఈ ఓ ప్రశాంత్ అన్నారు.వానాకాలం మరియు వేసంగిలో ఒకే పొలంలో సంవత్సరాలు తరబడి వరి సాగుచేయడం వలన వరిలో సల్ఫైడ్ దుష్ప్రభావాన్ని గమనిస్తాము. సల్ఫైడ్ దుష్ప్రభావం వలన 30-50 శాతం వరకు పంట దిగుబడి నష్టపోవడం జరుగుతుంది. వరిలో ఇటువంటి పరిస్థితికి కారణం స్థానికంగా అధిక నీటి ముంపు, తగిన రీతిలో పంట వేర్లకు గాలి అందకపోవటం నేలలో రసాయన చర్యల వలన మార్పు చెందడం. ఇనుము ధాతువు లోపం ఉండే పొలాల్లో అలాగే బరువు నేలల్లో సల్ఫైడ్ కలిగిన 20-20-0-13 లాంటి కాంప్లెక్సులను అధికంగా వాడటం లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫెట్ని గాని లేదా అమ్మోనియం సల్ఫైడ్ని గాని ఎక్కువగా వాడటం వలన ఈ సల్ఫైడ్ దుష్ప్రభావాన్ని పొలంలో గమనించవచ్చు.అలాగే సాధారణంగా చెరువుల క్రింద పొలాల్లో, కాలువల కింద నీటి పారుదల ఎల్లప్పుడూ ఉండే పొలాల్లో సల్ఫైడ్ దుష్ప్రభావాన్ని ఎక్కువగా గమనిస్తాము. ఈ సల్ఫైడ్ దుష్ప్రభావం వలన వరి నేలల్లో, పంట మధ్యకాలంలో అక్కడక్కడ గుంపులు గుంపులుగా బాగా పెరిగిన పంట మొత్తము పసుపు వర్ణములోకి మారి ఎదుగుదల క్షీణిస్తుంది. పొలంలోకి దిగి గమనించినట్లయితే మట్టి మెత్తగా ఉండి కాలు చాలా లోతుగా దిగబడిపోతుంది. అలాగే మట్టి నుంచి కుళ్ళిన వాసనను మనం గమనిస్తాము. పొలంలో నడుస్తున్నప్పుడు బుడగల రూపంలో గాలి బయటికి రావడం చూస్తాము. నేల నుంచి దుర్గంధపు వాసన మరియు మొక్కను వేర్లతో సహా బయటికి తీసినప్పుడు కూలిపోయిన గుడ్ల వాసన వస్తుంది. వేర్లు పూర్తిగా నల్లగా మారి జీవము లేక కుళ్ళిన వాసన వస్తుంది. ఈ ''సల్ఫైడ్'' దుష్ప్రభావం వలన మొక్కలు ఎదుగుదల క్షీణించి చనిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది.దీని దుష్ప్రభావం నివారణకు పైరు వేయటానికి మడిని తయారు చేయుటకు ముందు ఇటువంటి ప్రాంతాల్లో 1-2 బండ్ల ఎర్రమట్టిని వేసి బాగా కలియబెట్టి ఆరబెట్టడం, భూమిని ఎత్తు చేయటం చేయాలి. పొలంలో ఎత్తు వంపులు లేకుండా సమానంగా ఉండే విధంగా పొలాన్ని తయారు చేసుకోవాలి.

నీరు ఎక్కువగా నిలువ ఉంటే ఈ సల్ఫైడ్ దుష్ప్రభావం గమనిస్తాం. పంట కాలంలో దుష్ప్రభావం కనిపించినప్పుడు మొక్క వేర్లకు తగిన గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసి పంటను ఆరబెట్టాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెట్టెలు వచ్చే వరకు ఆరగట్టి అప్పుడప్పుడు మళ్ళీ నీరు అందివ్వాలి. అమ్మోనియం సల్ఫైడ్ వంటి ఎరువులను ఇలాంటి పొలాల్లో వాడరాదు. లీటర్ నీటికి ప్రోపినెబ్ 3గ్రాములు లేదా 2 గ్రా కార్బెండజిమ్ మరియు మంకోజెబ్ మరియు 10 గ్రా 19.19.19 మరియు 3గ్రా ఫార్ములా 4 మిశ్రమాన్ని కలిపి పిచికారి చేయాలని ఏఈఓ ప్రశాంత్ అన్నారు.

# ధైర్యానికి నిలువెత్తు రూపం చత్రపతి శివాజీ

* కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా
* భారీ ఊరేగింపుగా శివాజీ జయంతి వేడుకలు



శివంపేట ప్రజాజ్యోతి: శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివంపేట మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ మహారాజు విగ్రహానికి పాలాభిషేకం చేసి,భారీ ఊరేగింపు కార్యక్రమన్ని డీజే సౌండ్ తో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ప్రధాన వీధుల గుండా ఆటపాటలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం కొడకాంచి శివ ప్రసాద్ గౌడ్( నాని) వంజరి సాయిరాం,వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్,జంగం వెంకటేష్,వారాల గణేష్, కొడకంచి రవీందర్ గౌడ్,వంజరి గౌరీ శంకర్,ఇసుగారి అరుణ్ కుమార్,కమ్మరి ఆచారి,సరిగారి నారాయణ,కమలయ్య గారి వెంకటేష్,వజ్జ శ్రీను,బిజిలిపురం సత్తయ్య,లస్కరి ఆంజనేయులు,ఇసు గారి శ్రీను,ఈసారపు శ్రీనివాస్ గౌడ్, మీయ్యడి వెంకటేష్,సానె ఆనంద్,సాకలి శ్యామ్,సరిగారి హరికృష్ణ, యువజన సంగం సభ్యులు నిశాంత్,కార్తీక్ యాదవ్, మహేష్, అభి,మల్లికార్జున్ హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ చత్రపతి శివాజీ ధైర్యం,సాహసానికి నిలువెత్తురూపమని ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఔదార్యం

- హైమద్ నగర్ గ్రామానికి ౨౦౦ కుర్చీల బహూకరణ



దౌల్తాబాద్ / రాయపోల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): దౌల్తాబాద్ మండలం హైమద్ నగర్ గ్రామంలో 200 కుర్చీలను మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ హైమద్ నగర్ గ్రామానికి ఇటీవల వచ్చిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ ఇచ్చిన మాట తప్పకుండా 200 కుర్చీలను మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఆధ్వర్యంలో గ్రామానికి కుర్చీలను దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్, ఎంపీటీసీ తిరుపతి హైమద్ నగర్ గ్రామానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండలం పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అంటేనే ప్రత్యేక గుర్తింపు గతంలో ఇచ్చిన మాట ప్రకారం 200 కుర్చీలను పంపిణీ చేశారు. సేవా గుణం కలిగిన ప్రతి ఒక్కరు సేవ చేయాలని ప్రజలలో గుర్తింపు తెచ్చుకోవాలని ధనం కన్నా గుణం ముఖ్యమని గత నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురి అయినటువంటి ఎమ్మెల్సీ ఫారక్ హుస్సేన్ త్వరగా కోలుకొని ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ అహ్మద్, ఉమ్మడి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతకింది మంజూరు, మసీదు పెద్దలు మోల్ సాబ్, పాషా, రఫీ, ఆలీ, పటాన్, ఆలీ, బషీర్, తదితరులు ఉన్నారు.

## ఎల్లా లింగేశ్వర ప్రసన్న జాతరలో మాజీ ఎమ్మెల్యే

నాగల్గిద్ద ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నాగల్గిద్ద మండలం ఔదాత్ పూర్ గ్రామంలో మచ్చేందర్ నాథ్ మహారాజ్ మఠంలో నిర్వహించిన ఎల్లా లింగేశ్వర జాతర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి. అనంతరం మహారాజు శాలువాతో మాజీ ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండరి యాదవ్ యువ నాయకులు లక్ష్మణ్ నాయక్, గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ నార్సింగ్ రావు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జలీల్, నాయకులు అజయ్ పాటిల్, సుభాష్ పాటిల్, శివరాజ్, జగ్గప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి జాతర ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19 కౌడిపల్లి గ్రామంలో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున జాతర మహోత్సవాలకు సోమవారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు మదన్ రెడ్డిని అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మదన్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి కృప కటక్షాలతో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కృషి పాడిపంటలు బాగుండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా పిఏసిఎస్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కాలేరు శివాంజనేయులు , ఒగ్గు పూజారి శేఖర్ బృందం, జాతర నిర్వాహకులు యాదవ కుర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శనీయుడు శివాజీ మహారాజ్

– చెంగోల్ లో ఘనంగా జయంతి వేడుకలు

తాండూరు ఫిబ్రవరి 19ప్రజా జ్యోతి :–
అందరికి ఆదర్శ నీయుడుగా పేరుగాంచిన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు.



తాండూరు మండలం చెంగోల్ గ్రామంలోని స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ యువ నాయకుడు గౌడి రాములు ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధించే దిశగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాకేష్ గౌడ్, హన్మయ, నారాయణ రెడ్డి,లక్ష్మి కాంత్ రెడ్డి,మల్లేష్, నరేష్,బాల్ రాజ్,నర్సిములు, చిన్న,వెంకట్,ఊషప్ప, మహిపాల్, అనీల్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో ముమ్మరంగా సీసీ రోడ్డు పనులు

**-మాటకు కట్టుబడి ఉన్న నాయకుడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
**- కాంగ్రెస్ యువ నాయకుడు గౌడి రాములు**

తాండూరు ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :
రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ముమ్మరంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంది. తాండూర్ మండలం చింతామణి పట్నం గ్రామంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో



గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టామని కాంగ్రెస్ యువ నాయకుడు గౌడి రాములు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వెంకటయ్య గౌడ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి రవి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగాయువ నాయకుడు గౌడి రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా తదుపరి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామాల అభివృద్ధి పనులకోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులను విడుదల చేశారని చెప్పారు. ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మాట ఇస్తే తప్పని వ్యక్తిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, యువకులు రమేష్, బాలకృష్ణ, నర్సిములు గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస రామానుజన్ పురస్కారం అవార్డులు అందుకున్న నవీన స్కూల్ విద్యార్థులు

కొడంగల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్ :
శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ అమరేష్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో నిర్వహించిన పోటీ పరీక్షలకు స్థానిక




నవీన ఆదర్శ ప్లేకం హై స్కూల్ వారు పాల్గొని విజేతలుగా గెలుపొంది రిటైర్డ్ ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా బహుమతు లు అందుకున్నారు . అందుకున్న వారిలో బి అక్షిత, 8వ తరగతి, సాయి శ్రీ తొమ్మిదవ తరగతి, రాజు, అభిషేక్ పదవ తరగతి, ఉన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య, ప్రిన్సిపల్ డి వి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ సంతోష ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పోటీ పరీక్షలో నెగ్గి బహుమతులు అందుకున్న విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## గుండ్లకుంటలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి

కొడంగల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి న్యూస్:
కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో గల నాల్గవ వార్డు గుండ్లకుంట లో చత్రపతి శివాజీ మహారాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ మహెూత్సవానికి మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి



ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని జాగృతం చేయడానికి పుట్టాడన్నట్లుగా ప్రతి ఒక్కరికి ఆదర్శనీయుడుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు ఎవరంటే చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఉ షా రాజేందర్, వార్డు కౌన్సిలర్ రమేష్ , యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా , టౌన్ ప్రచార కార్యదర్శి దాము , చత్రపతి శివాజీ మహారాజ్ సంఘం సభ్యులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి రోల్ మోడల్ శివాజీ

– మరాఠా సామ్రాజ్యాన్ని పునరుద్ధరించడంలో శివాజీది కీలకపాత్ర
– మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి నిలిచిన పోరాటయోధుడు: ఎంపీపీ బాలేశ్వర్ గుప్త

యలాల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి
ప్రతి ఒక్కరికి శివాజీ ఆదర్శంగా నిలిచారని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. సోమవారం చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా యాలాల మండల కేంద్రంతోపాటు



జుంటుపల్లి గ్రామంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యాలాల మండల కేంద్రంలో శివాజీ జయంతోత్సవాల్లో వారు మాట్లాడుతూ... మండల కేంద్రంలో గతంలో వివేకానంద, అంబేద్కర్, గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూత్ శివాజీ విగ్రహం కావాలని కోరగా వెంటనే ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా గారు త్వరలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని యూత్ కోరిక మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో యువకులు ఆనందంతో చేసిన కరతాల ధ్వనులు ఆ ప్రాంగణమంతా మారుమ్రగాయి. జుంటుపల్లి గ్రామంలో శివాజీ ఉత్సవాల్లో భాగంగా వారు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం శివాజీ జయంతోత్సవాల్లో తాను పాల్గొంటున్నానన్నారు. గత సంవత్సరం శివాజీ జయంతిని ఆగ్రా కోటలో అధికారికంగా నిర్వహించడం జరిగిందన్నారు. 1630 సంవత్సరంలో పూణేలోని శివనేరి కోటాలో శివాజీ మహారాజ్ జన్మించడం జరిగిందన్నారు. శివాజీ ఒక ప్రాంతానికి చెందినవాడు కాదన్నారు. భారతదేశ ప్రతి ప్రాంతానికి వారి గొప్పతనం తెలుసన్నారు. భారతదేశాన్ని విదేశీ ఆక్రమణదారుల నుండి విడిపించేందుకు చేసిన ప్రయత్నాలను భారతదేశం కలకాలం గుర్తుంచుకుంటుందన్నారు. స్వరాజ్యం ఆయన కలగా జీవించారన్నారు. మహారాష్ట్రకు చెందిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 1870లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని మొట్టమొదటిగా ప్రారంభించడం జరిగిందన్నారు. రాయగడ్ కోటాలో శివాజీ సమాధిని కనుగొన్న తర్వాత శివాజీ మహారాజ్ జయంతిని మొదట పూణేలో జరుపుకోవడం జరిగిందన్నారు. జ్యోతిరావు పూలే తర్వాత గొప్ప స్వాతంత్ర సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ ఈ దినోత్సవాన్ని జరుపుకునే సాంప్రదాయాన్ని కొనసాగించడం జరిగిందన్నారు. దేశానికి హీరోగా రూల్ మాడల్గా నిలువడమే కాకుండా యూత్ గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి శివాజీ అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం శివాజీ మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించడం జరిగిందన్నారు.

## పోరాట స్ఫూర్తిగా నిదర్శనం శివాజీ

శివాజీ అంటేనే యూత్ ఐకాన్: మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి

యాలాల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి
పోరాట స్ఫూర్తికి త్యాగనిరతికి, అకుంఠిత దీక్షకు మారుపేరుగా శివాజీ మహారాజ్ ప్రతి ఒక్కరి మనసులో చిరకాలం నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని అక్కంపల్లి, చెన్నారం, అన్నాసాగర్ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సర్పంచులతో కలిసి శివాజీ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి యువతకు చత్రపతి శివాజీ ఐకాన్ గా నిలిచారన్నారు. శివాజీ జయంతిని ప్రతి సంవత్సరం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటు న్నామన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామానికి శివాజీ విగ్రహాలను తన హయాంలో అందించడం జరిగిందన్నారు. విదేశీ ఆక్రమణదారుల నుండి దేశానికి విముక్తి కలిగించడంలో శివాజీ ఎనలేని కృషి చేశారన్నారు. యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకొని తాము చేయాల్సిన పనిని దీక్షతో చేసి విజయం సాధించి జీవితంలో స్థిరపడి నలుగురికి మార్గదర్శకంగా ఉండాలన్నారు. గ్రామ గ్రామాన శివాజీ జయంతిని ఒక ఉత్సవంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. శివాజీ విగ్రహ ఏర్పాటులో గ్రామాల సర్పంచులు ప్రధాన భూమిక పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో అక్కంపల్లి సర్పంచ్



లక్ష్మీనారాయణ, చెన్నారం సర్పంచ్ సాయిలు, మాజీ సర్పంచ్ శివ, అన్నా సాగర్ సర్పంచ్ రవికుమార్, సాయిలు,సీనియర్ నాయకులు ఆశన్న, మధుసూధన్ రెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్, నాయకులు నారాయణ, శివ కుమార్, సాయిలు, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, రవి, అరవింద్ రెడ్డి, కృష్ణ, శేకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్, మహేష్ రెడ్డి, రఘు, విక్రాంత తదితరులున్నారు

## ప్రశాంతంగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

–రూ 65 కోట్ల 35 లక్షల బడ్జెట్ను ప్రవేశపెట్టిన చైర్ పర్సన్
– ఎమ్మెల్యే నిధులు ద్వారా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు
– రాజకీయాలు పక్కన పెట్టి ప్రజాసేవ కోసం అంకితం అవ్వాలి
– గత ప్రభుత్వం జీవోలకే పరిమితం
– తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :
తాండూర్ మున్సిపల్ సర్వసాధారణ బడ్జెట్ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న అధ్యక్షతన ప్రశాంతంగా ముగిసింది. ఇట్టి సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఇట్టి సమావేశంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న





ప్రవేశపెట్టిన రూ 65కోట్ల 35 లక్షల ఆర్థిక బడ్జెట్ కు కౌన్సిలర్లు అందరూ కూడ రాజకీయాలకు అతీతంగా ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రవేశ పెట్టిన మున్సిపల్ ఆర్థిక బడ్జెట్ తో 36 వార్డుల్లో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు మనపై నమ్మకంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్నారు వారి మాటలు నిలబెట్టేందుకు అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే వార్డులు అభివృద్ధిలో నిలపగలుగుతామని కౌన్సిలర్లకు సూచించారు. అదేవిధంగా తాండూరు మున్సిపల్ కు ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ 4కోట్ల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు ఒక్కో కౌన్సిలర్ కు రూ 10 లక్షల నిధులు సమాన భాగాలుగా వారి వారి వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం నిధులను కేటాయించామన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడాలని చెప్పారు. ఉన్న వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గత ప్రభుత్వం బడ్జెట్ లేకుండానే జీవో కాపీలతో బురిడీ కొట్టించారని విమర్శించారు. బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు నిలిచిపోవడానికి ఎన్నో కారణాలు ఉన్నాయని కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. త్వరలోనే బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకువచ్చిన అన్ని అంశాలు కూడా తీరని ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా, కౌన్సిలర్లు పట్లోళ్ల రత్నమాల,సాజిద్ అలీ,ఆసిఫ్, ఫ్లోర్ లీడర్లు మధుబాల, అంతారం లలిత, సోమశేఖర్, నీరజా రెడ్డి, ప్రభాకర్ గౌడ్. అబ్దుల్ రజాక్, బోయ రవి, వెంకన్న గౌడ్, విజయాదేవి, ఎర్రం వసంత, అశ్విని గుండప్ప, మంకాల రాఘవేందర్, భీంసింగ్, సాహు శ్రీలత, పూజ, సంగీత ఠాకూర్: సింధూజ గౌడ్, బాలప్ప, లావణ్య, సల్మా పాతిమా, మమత, ముక్తార్ నాజ్, వరాల శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖవి, వెంకట్రామ్ నాయక్, మునేజర్ నరేందర్ రెడ్డి, డీఈ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**ఛత్రపతి శివాజీ దార్శనికత, పాలన విధానాలు ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రతిబింబిస్తాయి**

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి )
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహాదేవపురం, శ్రీరామ్ నగర్, చంద్రగిరినగర్ కాలనీల్లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపించే గొప్ప నాయకుడని అన్నారు. శివాజీ ఆలోచనలు, విధానాలు, పాలన వ్యవస్థ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనల్లో, పాలనలో ప్రతిబింబిస్తాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 పైగా సీట్లు గెలుస్తుందని, మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు పున్నా రెడ్డి, మోతె శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకట్, సాయి ప్రతాప్, సాయి ప్రసాద్, మధుసూదన్, రాజు, నవీన్, శ్రీను, శ్యామ్, నగేష్, బలరాం, సంతోష్, శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ అనుబంధ సంఘాల సభ్యులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న శ్యామల అఖిల్ రెడ్డి

కొత్తూరు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)
కొత్తూరు మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డిని కేశంపేట మండలం పాటిగడ్డ గ్రామానికి చెందిన యువజన సంఘం కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామల



అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సోమవారం ఆయన స్వగృహంలో శ్యాంసుందర్ రెడ్డిని కలుసుకుని శాలువాతో సన్మానించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రెడ్డి గెలుపులో క్రియాశీల పాత్ర పోషించాలని రెడ్డి పేర్కొన్నారు యువతకు నిరంతరం అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీని యువజన సంఘం అధ్యక్షులు శ్యామల అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## యువత స్వయం కృషితో ఎదగాలి

**పెంజర్లలో అయ్యప్ప గ్లాస్ అల్యూమినియం షాపును ప్రారంభించిన**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**హాజరైన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి**

కొత్తూరు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)
యువత స్వయం కృషితో ఎదగాలి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.సోమవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప గ్లాస్






అల్యూమినియం షాపును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం షాప్ యజమాని శ్రీధర్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి,బాబర్ ఖాన్,మామిడి జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు సుదర్శన్ గౌడ్, శంకరయ్య,ఎంపిటిసిలు రవీందర్ రెడ్డి,కొమ్ము కృష్ణ,మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,కుమ్మరి రమేష్,కాంగ్రెస్ నాయకుడు ఎర్రోళ్ల జగన్,సాయి చింత తేజేశ్వర్,అనిల్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నీరు

**షాద్ నగర్ "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"**
**ఇటివలే అసెంబ్లీలో సమస్యపై ప్రస్తావించిన "ఎమ్మెల్యే శంకర్"**
**స్పందించిన మిషన్ భగీరథ అధికారులు**
**మరమత్తు పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే శంకర్**

కొత్తూరు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)
కొత్తూరు మున్సిపాలిటీకి తలెత్తిన మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో అధిగమించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మిషన్ భగీరథ పనుల ఉదాసీనతపై




సభలో స్పీకర్ దృష్టికి తెచ్చారు.గత కొంతకాలంగా కొత్తూరు మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నీరు సరఫరా జరుగుతున్న అలసత్వంపై సభలో ప్రశ్నించారు.అయ్యప్ప టెంపుల్ వద్ద మిషన్ భగీరథ పైపుల లీకేజీ సమస్యల కారణంగా నీటి సరఫరా జరగడంలేదని దీనిని వెంటనే పునరుద్ధరించి కొత్తూరు మున్సిపాలిటీ ప్రజలకు మిషన్ భగీరథ నీరు అందించాలని సభ దృష్టికి తెచ్చారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సోమవారం ఇట్టి పనులను మిషన్ భగీరథ అధికారి సందీప్ ఆధ్వర్యంలో మరమ్మత్తురు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మరమ్మత్తు పనులు ప్రారంభం అయ్యాయని మరో మూడు రోజుల్లో కొత్తూరు మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నీరు విడుదల అవుతాయని పేర్కొన్నారు. మరమ్మత్తుల పనుల విషయంలో అలసత్వం అధికారుల ఉదాసీనత వెరసి ఇంతకాలంగా నీరు సరఫరా కాలేదని, ప్రస్తుతం అసెంబ్లీలో ఈ సమస్యను లేవనెత్తిన కారణంగా అధికారులు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టారని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. సోమవారం మరమత్తు పనులను ఎమ్మెల్యే శంకర్ స్వయంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నీరు అందే విధంగా అధికారులు ప్రయత్నించాలని ఎమ్మెల్యే శంకర్ ఆదేశించారు.

# నిర్దేశిత సమయంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నూతన బస్తీ దవాఖానాల ఏర్పాటుకు అనువైన భవనాలను గుర్తించాలి
- పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా ప్రధాన కర్తవ్యంగా స్థానిక సంస్థలు పని చేయాలి
- ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి శుక్రవారం నాటికి అక్కడి పరిస్థితులపై నివేదిక అందించాలి
- టెయిల్ ఎండ్ ప్రాంతాల వరకు సాగు నీరందేలా కట్టుదిట్టంగా వ్యవహరించాలి
- మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -19:** వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు సమర్పించే దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. సోమవారం మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజల అర్జీలను స్వీకరించారు. మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన వి.రజిత సింగరేణి ఆర్జి 3 సంస్థ సేకరించిన ఇంటి ఆర్ అండ్ ఆర్ జాబితాలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయలేదని, ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం అందించలేదని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ వెంటనే సమస్య పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని మున్సిపాలిటీకి చెందిన పి.సదానందం మంథని మున్సిపాలిటీ పరిధిలో మీ-సేవా కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మంథని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన నూనెటి లింగయ్య ఆర్జి 2 ఓపెన్ కాస్ట్ విస్తరణ కోసం లద్నాపూర్ లోని నివాస గృహములు సేకరించుటలో భాగంగా సర్వే నెంబర్ 259 లో గృహ వివరాలు తప్పుగా నమోదయ్యాయని, వాటిని సరిచేసి పరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రామగిరి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు మంథని డివిజన్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మంథని పట్టణంలో నూతన బస్తీ దవాఖానాల ఏర్పాటుకు అనువైన భవనాలను గుర్తించాలని కలెక్టర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ కు సూచించారు. మంథని డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లను నిరంతరం తనిఖీ చేస్తూ వైద్యాధికారులు, గైనకాలజిస్ట్, ఇతర సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మంథని డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రసవాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ ఆస్పత్రులలో జరుగుతున్న సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ఆపరేషన్ల సంఖ్యను ఎప్పటికప్పుడు పరిశీలించి, సిజేరియన్ ఆపరేషన్ లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. పభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని, ఆసుపత్రిలో రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రాకుండా ఎప్పటికప్పుడు స్టాక్ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ప్రధాన కర్తవ్యంగా గ్రామ పంచాయతీలు, మంథని మున్సిపాలిటీ పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ వ్యాప్తంగా వాటర్ ఆడిట్ నిర్వహించాలని, ప్రతి గ్రామం వారీగా విద్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలు ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా స్థితి గతులపై నివేదిక తయారు చేసుకోవాలని, గ్రిడ్, ఇంట్రా నీటి సరఫరా వివరాలు పరిశీలించాలని, రాబోయే వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మంథని పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని, ముందస్తుగా అవసరమైన మేర డంప్ షెడ్స్ తయారు చేయాలని, పంచాయతీలో అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని అవసరమైన మేర చెత్త సేకరించే ఆటోలను ప్రోక్యూర్ చేయాలని, ప్రణాళికాబద్ధంగా చెత్త సేకరణ నిర్వహణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మంథని డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టిలను తనిఖీ చేసి అక్కడ కార్మికులకు ఉన్న పరిస్థితులు, కార్మికులకు కల్పించిన వసతులు,వారి జీవన విధానం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక శుక్రవారం లోగా అందించాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సారెస్పీ నీటి విడుదల టెయిల్ ఎండ్ వరకు చేరే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, కాలువలో అందుబాటులో ఉన్న నీరు పూర్తిస్థాయిలో వినియోగించు కుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని, సాగు నీటి విడుదల సంబంధించిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు రైతులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, తహసిల్దార్, సంబంధిత వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్
- ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జాతర నిర్వహణ
- రామగుండం, అంతర్గాం, గోలి వాడ సమక్క సారలమ్మ

జాతర నిర్వహణ పై సమీక్షించిన అదనపు కలెక్టర్




**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి- 19:** జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై గతంలో నిర్వహించిన సమావేశంలో నిర్ణయించిన జాతర పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, సమక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపద్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణకు సంబంధించి ఆర్.ఎఫ్.సి.ఎల్. జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు . ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు.జాతర సందర్భంగా పారిశు ద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతిరోజు చెత్తను శుభ్రపర్చుట, స్నానాలు ఆచరించ డానికి షవర్స్ ఏర్పాటు చేయాలని, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని, విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేప్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్ట డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పుణ్యస్నానాలు చేసే వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు దేవాదాయ శాఖ వారు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఆర్.ఎఫ్.సి.ఎల్ అధికారులు , కార్యాలయ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థలం పరిశీలన

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -19:** మంథని పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించేందుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంథని ప్రభుత్వ ఆసుపత్రిని, ఆసుపత్రిలో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మంథనిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఆస్పత్రి నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. మంథని ప్రభుత్వ ఆసుపత్రి భవనం పాతదై, ఎక్కువ మరమ్మత్తులు చేసే స్థితిలో ఉన్నందున, అలాగే ఆసుపత్రిలో ఎక్కువ ఖాళీ స్థలం అందుబాటులో ఉందని, మంథని ప్రభుత్వ ఆసుపత్రిని కూల్చివేసి, ఖాళీ స్థలం కలిపి అదే స్థలంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంథని పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి, పక్కా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, మంథని ఆసుపత్రి ఇంచార్జీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి)** పూసాల రోడ్ చత్రపతి శివాజీ చౌరస్తా వద్ద చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి,స్వీట్లు పంచి పెట్టి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్. చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు ఎనగందుల సతీష్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవన్న , ప్రధాన కార్యదర్శిలు గజభింకర్ పవన్, గుడ్ల వెంకటేష్, సీనియర్ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్, దాసరి వెంకటేష్, బీజేవైఎం జిల్లా కన్వీనర్ బుర్ర సతీష్ గౌడ్, కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, మారేడు కొండ సదయ్య, పోచంపల్లి ఈశ్వర్, వల్స సాయి కిరణ్, కోయ్యడ శ్రీకాంత్, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, శంకర్, అరవింద్, సదయ్య, అభిమానులు అంతటి సంతోష్, తిరుపతి, ఎల్ల మల్లేశం, ఆర్ సి ఎం రాజన్న, శ్రీనివాస్, నిశాంత్, శ్రీనివాస్, రమేష్, ప్రసాద్, హరిహరన్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కథలాపూర్, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలోని సిరికొండ గ్రామంలో హిందూ యువసేన ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హిందూసేన యువకులు మాట్లాడుతూ..మరాతా సామ్రాజన్ని నెలకొల్పి మచ్చలేని వ్యక్తిత్వంలో మతసామరస్యంతో స్త్రీలను గౌరవించడం ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించిన సాహసి, సహన శీలి వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. యువత చెడు మార్గంలో కాకుండా హిందూ సమాజం ఉద్దరణ కోసం పాటుపడుతూ,సంస్కృతి సాంప్రాదాయాలను గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలోయూత్ అధ్యక్షులు వెంకటేష్, క్రాంతి, సన్నీ, అనిల్ రెడ్డి, రాజు, తరుణ్, అరవింద్, బాలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి దిశగా మంథని నియోజకవర్గం




**మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా పరిశ్రమల, ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మంథని మండల పరిషత్ అధ్యక్షుడు కొండ శంకర్ లు పేర్కొన్నారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ప్రాంత అభివృద్ధి కోసం రూ 33 కోట్లు నిధులు తీసుకువచ్చారన్నారు. దానిలో భాగంగానే మంథని మండలానికి రూ 7.57 కోట్లు తీసుకువచ్చారని మంథని మండలంలో చేపట్టే అభివృద్ధి పనులు మార్చి 25 లోపు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మంథని నియోజక వర్గం గత పది సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, మంథని ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా నడపించేందుకు ప్రత్యేక నిధులు ప్రతి గ్రామానికి కేటాయించారన్నారు. మండలంలో ఆయా గ్రామాల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేందుకు గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. యాసంగి పంటలకు చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు త్వరితగతిన డబ్బులు చెల్లించేందుకు శ్రీధర్ బాబు చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, ఓడ్నాల శ్రీనివాస్, బూడిద శంకర్, కుడుదుల వెంకన్న, జనగామ నరసింహరావు, గోటికార్ కిషన్ జి, పూదరి ఓదెలు, అక్కపాక సదయ్య, రాజేశ్వర్, గుమ్మడి రాజయ్య, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, ఎండి హైసన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**సిరిసిల్ల, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయడం కోసం సిరిసిల్ల పట్టణంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశానికి వస్తున్న మందకృష్ణ పర్యటనను విజయవంతం చేయడం కోసం ఈనెల 25 నుండి మార్చి 07 వరకు నూతన మండల కమిటీలు, గ్రామ కమిటీల నిర్మాణం కోసం మండలాల వారీగా ఇంచార్జీలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ ఇంజం వెంకటస్వామి, బెజ్జంకి అనిల్, గుండా థామస్, ఎలగందు బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పసుల కమలాకర్, దుబ్బల సంపత్, మంగలి చంద్రమౌళి, లక్కేపాక శంకరయ్య, ముత్యం రాజు ఉన్నారు.

## సుల్తానాపూర్ విద్యార్థికి మంత్రి చేతుల మీదుగా జ్ఞాపిక అందజేత



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి)** చిన్న వయసులోనే సంగీత గాయకుడిగా వివిధ ప్రదేశాలలో తన గానంతో ప్రజలను అబ్బురపరుస్తున్న సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి అభిరామ్ ఆదివారం కరీంనగర్ లో జరుగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అభిరామ్ నీ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మెమెంటో మరియు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే తన సంగీత గానంతో ప్రతిభా చూపుతున్న అభిరామ్ కు మంచి భవిష్యత్తు ఉందని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నిస్సహాయురాలికి చేయూత నిచ్చిన రజిత



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి)** పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ లో గరిగంటి సత్యమ్మ నిస్సహాయ స్థితి లో ఉండగా రెయిన్ బో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీలారపు రజిత ఆమెను పరామర్శించి ఆమెకు భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం సత్యమ్మ ను వారి ఇంటి వద్ద వదిలేసి కుటుంబ సభ్యులకు పలు సూచనలు చేసారు.

## డిజిటలైజేషన్ ద్వారా ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్ భద్రం

జిఎం పర్సనల్ హనుమంత రావు



**గోదావరిఖని, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** డిజిటలైజేషన్ ద్వారా ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్ వివరాలను కచ్చితత్వంతో శాశ్వతంగా భద్రపరచ వచ్చునని జిఎం పర్సనల్ (ఐ.ఆర్.పిఎం) బి. హనుమంత రావు తెలిపారు. సోమవారం స్థానిక జి ఎం కార్యాయంలో సింగరేణి జిఎం పర్సనల్ (ఐ.ఆర్.పిఎం) కార్పోరేట్ బి. హనుమంత రావు ఆర్.జి.1 ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో పర్సనల్ విభాగం పై సమీక్షా సమావేశం నిర్వహిచారు.ఈ సందర్భంగా జిఎం పర్సనల్ ఆర్.జి 1 ఏరియా కార్మికులకు సంబందించిన విద్య, వైద్య సౌకర్యాలు, క్యాంటిన్ల స్థితిగతులు తదితర అంశాల పై చర్చించారు. ప్రమోషన్స్, టర్మినల్ బెన్ ఫిట్స్, పిఎఫ్, పెన్షన్ సంబందిత సమస్యలు, ట్రాన్స్ ఫర్, విధులకు గైహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు, సి.ఎం.పి.ఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు, క్వార్టర్ అలాట్ మెంట్, కోర్ట్ కేసుల వివరాలు, బదిలీలకు సంబందించిన ఆర్జీ-1 లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన విషయాల పై చర్చించారు.ఉద్యోగులకు అందవలసిన సంక్షేమ సదుపాయాలు, టెర్మినల్ బెన్ఫిట్స్ చెల్లింపు, గైర్హాజరు ఉద్యోగులను సంక్షేమ అధికారులు వారి నివాసాల వద్ద కుటుంబ సభ్యుల సమక్షం లో కౌన్సిలింగ్ నిర్వహించి ఉద్యోగానికి గైర్హాజరు కాకుండా సక్రమం గా ఉద్యోగం చేసుకునేలా చేయాలని సూచించారు.పర్సనల్ డిపార్ట్ మెంట్ కు విచ్చేసి కంపెనీ వ్యాప్తంగా పర్సనల్ ఫైల్స్ డిజిటలైజేషన్ కోసం స్కానింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో వాటి స్థితి, అందుకు సంబందించి తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది. డిజిటలైజేషన్ ద్వారా ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్ వివరాలను కచ్చితత్వంతో శాశ్వతంగా భద్రపరచ వచ్చు అని తెలిపారు. ఈ సమావేశంలో పర్సనల్ ఏజీఎం సి.హెచ్ లక్ష్మి నారాయణ , డిప్యూటి పర్సనల్ మేనేజర్ నరేన్ చక్రవర్తి, సూపర్ బజార్ మేనేజర్ ప్రకాష్, సీనియర్ పి.ఒ లు బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్ సంక్షేమ అధికారులు హనుమంత రావు, గణేశ్, రవీంధర్, ఇక్బాల్ షరీఫ్, ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

## ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో చర్చించారు. ఓటర్ల



నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, ఇల్లందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ దారా ప్రసాద్, ఎలక్షన్ సిబ్బంది నవీన్ ఇల్లందు భద్రాచలం మణుగూరు, కొత్తగూడెం తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుడుకి ఆర్థిక సహాయం

కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:

సింగరేణి మండలపరిధిలోని పేరేపల్లి గ్రామానికి చెందిన శివ అగర్వాల్ గత ముప్పయి సంవత్సరాల క్రితం హైదరాబాదు వెళ్లి అక్కడ స్థిర పడ్డారు. గత నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదం లో వారి కుటుంబం గాయాలు అయ్యాయి. దీంతో వారి కుటుంబం తాత్కాలికంగా ఉపాదిని కోల్పోయారు.



అంతేకాక వైద్యానికి అధికంగా ఖర్చు అవ్వడంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారు. శివ అగర్వాల్ తోటి మిత్రులతో కలిసి 1993లో పదో తరగతి కారేపల్లి లో చదువుకున్నాడు. ఈ బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి చిన్న నాటి మిత్రుడి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.26.000 వేలును సేకరించారు. ఆ నగదును ఆదివారం హైదరాబాద్ వెళ్లి స్నేహితుని కుటంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ బాల్య మిత్రులు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందుల ప్రసాద్, నక్క వినయ్ సాగర్, నిర్మల,డిస్కామ్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ తులసిరామ్, అదేర్ల నాగేశ్వరరావు,కలిసి ఆ మొత్తాన్ని అందజేశారు. మానవతా దృక్పథంతో మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను పలువురు, అభినందించారు.

## కొత్తగూడెం ధర్నాకు తన బృందంతో బయలుదేరిన ఎల్ హెచ్ పి ఎస్.ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్

కల్లూరు ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని కల్లూరు మండల అధ్యక్షుడు. బానోత్.నందు నాయక్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం.జిల్లా కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన ఎల్ హెచ్ పి ఎస్. నాయకులు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్. మాట్లాడుతూ.భద్రాద్రి కొత్తగూడెం. జిల్లా డి ఎం హెచ్ ఓ. శిరీషను.




ప్రభుత్వం విచారణ జరిపించి పదవి నుండి తొలగించి నంగార భేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు. రాజేష్ నాయక్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్రు నాయక్. రాష్ట్ర కార్యదర్శి గుగులోతు. కృష్ణ నాయక్ ,ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్.దశరథ్ నాయక్.వైరా నియోజకవర్గ అధ్యక్షుడు.లకావత్ నాగేశ్వరావు నాయక్.కల్లూరు మండల అధ్యక్షుడు నందు నాయక్.తల్లాడ మండల అధ్యక్షుడు రవి నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షుడు. పండు నాయక్.వైరా మండల అధ్యక్షుడు నరేష్ నాయక్.రవి నాయక్ రాజేష్. తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

## తల్లాడ మండలాన్ని ప్రగతి పథంలో నిలుపుతా: ఎంపీడీవో చంద్రమౌళి

తల్లాడ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి న్యూస్):

తల్లాడ మండలాన్ని ప్రగతి పదవులు నడిపేందుకు ప్రజలు సహకరించాలని



ఎంపీడీవో తల్లాడ ఎంపీడీవో మిట్టకూల చంద్రమౌళి అన్నారు. సోమవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుండి ఇక్కడకు వచ్చానని తెలిపారు. తల్లాడ మండల నాయకులు, ప్రజల సహకారంతో మండలాన్ని ప్రభుత్వపరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

### దారి తప్పిన రహదారి..

# మారిన రైల్వే లైన్

## అన్నింట అన్యాయమేనా..?
## రాష్ట్రగుమ్మం వెల వెల పోనుందా..?
## అభివృద్ధికి ఆమడదూరం కానుందా..?
## పేటకు పట్టిన గ్రహణం ఎప్పటికీ వీడేను...?
## లోపం నాయకులదా...ప్రజలదా..?

**దేశమైనా, రాష్ట్రమైనా, జిల్లా అయినా నియోజకవర్గ కేంద్రమైన చివరికి మండల కేంద్రం అభివృద్ధి చెందాలన్నా రహదారులు చాలా ముఖ్యం అందువలనే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రహదారులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తాయి. ఎందుకంటే గ్రామాలలో ప్రజా రవాణా అనుకూలంగా ఉన్నప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. అక్కడ పండిన పంటలు త్వరితగతిన తరలించుకునే వీలు కూడా ఉంటుంది.. సరైన రవాణా సౌకర్యం లేకపోతే పండిన పంటలతో పాటు అక్కడ జనజీవనం కూడా అస్తవ్యస్తమవుతుం దనటంలో ఎటువంటి సందేహం లేదు.. ఇదంతా ఎందుకు అని ఆలోచిస్తున్నారా..? అసలు విషయానికి వచ్చేద్దాం.. అశ్వారావుపేట పట్టణం తెలంగాణ రాష్ట్రానికి ముఖద్వారం.. ఎక్కడైనా రెండు రాష్ట్రాలను అనుసంధానించే పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఆ పట్టణం గుండా రహదారులకు రైల్వే ప్రయాణాలకు అనుసంధానించడం పరిపాటి.. ఎందుకంటే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలు మరో రాష్ట్రంలోనికి ప్రవేశించగానే ఆ రాష్ట్రం అభివృద్ధి ఆ గుమ్మంలోనే కనిపించేలా రాష్ట్రాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటాయి. అదేమి చిత్రమో కానీ తెలంగాణ రాష్ట్ర గుమ్మమైన అశ్వారావుపేటకు గ్రహణం పట్టింది.. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి అడుగు పెట్టాలంటే ఈ పట్టణమే ముఖద్వారం... అటువంటి ద్వారానికి గ్రీన్ ఫీల్డ్ హైవే రూపంలో తొలి అన్యాయం జరగగా... మరో మారు రైల్వే లైన్ కూడా తరలిపోవడంతో మరోసారి అన్యాయం జరిగినట్లే కనిపిస్తోంది..**

అశ్వారావుపేట, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:

అభివృద్ధిలో కీలకం కానున్న రవాణారంగం ఈ



ప్రాంతానికి దూరం కావడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో అశ్వారావుపేట నిలవనుందా అనే సందేహం సామాన్య ప్రజలకు సైతం కలగక మానదు..

దారితప్పిన రహదారి ...మారిన రైల్వే లైన్

తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి వరకు నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే తొలుత ప్రస్తుతం ఉన్న హైవేకు అనుసంధానంగానే నిర్మిస్తూ పట్టణాలకు వెలుపల నుండి వెళ్లేలా సర్వే నిర్వహించారు. తర్వాత ఈ ప్రాంత వ్యాపారులు అభ్యంతరం చెప్పారు అన్న సాకును చూపి దూరభారం తగ్గుతుందని నియోజకవర్గ కేంద్రనికి ఎక్కడ అనుసంధానించకుండా రహదారి నిర్మాణంలో ఈ ప్రాంత రవాణా సౌకర్యానికి పూర్తిగా అన్యాయం చేశారు. ఇప్పుడు కూడా గతంలో భద్రాచలం నుండి కొవ్వూరు సర్వే చేసిన రైల్వే లైన్ ను పరిగణంలోనికి తీసుకోకుండా ప్రస్తుతం నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన నుంచి రైల్వే లైన్ వెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది ఇదే జరిగితే ఈ ప్రాంతం అభివృద్ధిలో ఆమడ దూరం పోనుందా...




అనే సందేహం కలుగకమానదు

**ఉద్యానవన పంటలకు నెలవు.. ఈ ప్రాంతం**

అశ్వారావుపేట నియోజకవర్గం ఉద్యానవన పంటలకు పెట్టింది పేరు తెలంగాణ రాష్ట్రంలో అదిలాబాద్ మహబూబ్నగర్ జిల్లాల ప్రజలు కూడా ఈ ప్రాంతంలో పర్యటించి ఉద్యానవన పంటలను పరిశీలించి మెళుకువలు తెలుసుకుంటున్నారు.. వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటతోపాటు మామిడి, జామ, సపోటా, కొబ్బరి వంటి పంటలు ఈ ప్రాంతంలో ఎక్కువగా పండుతాయి. పండిన పంటలను ఇతర రాష్ట్రాలలోని ప్రధాన నగరాలకు తరలింపు ప్రక్రియలో రైతులు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో రవాణా ఖర్చుకు అధికంగా నష్టపోతున్నారు.

**అభివృద్ధి దిశగా మెరిసిపోనున్న ఆంధ్ర ముఖద్వారం**

అవును నిజమే.. తెలంగాణ రాష్ట్ర ముఖ ద్వారం అయినా అశ్వారావుపేట తో పోల్చుకుంటే ఆంధ్రరాష్ట్ర ముఖద్వారం జీలుగుమిల్లి చాలా చిన్న పట్టణం అయినా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపిన అక్కడి ప్రభుత్వం రాష్ట్ర ముఖద్వారంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నేవీ కి సంబంధించిన అతి పెద్ద ప్రాజెక్టును అక్కడ ఏర్పాటు చేయనుంది దీంతో చుట్టుపక్కల నున్న ఏజెన్సీ యువతకు ఉద్యోగ ఉపాధితో పాటు ఆ ప్రాంత అభివృద్ధిలో కూడా ఈ ప్రాజెక్టు కీలకంగా కానుంది... తెలంగాణ రాష్ట్ర ముఖద్వారం వెల వెల పోనుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ ద్వారం మాత్రం వెలుగు పోనుంది... ఇప్పటికైనా ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి వివరించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరీక్షించి నివేదికలు అందజేయాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులలో బి. వీర%శీ% రాజు ప్రొప్రైటర్ వై జె ఆర్ ఏజెన్సీస్ మర్లపాడు గ్రామం, వేంసూర్ మండలం, ఖమ్మం జిల్లా వాస్తవ్యులు. తాము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల గ్రామ పంచాయతీలకు మొక్కలు, ట్రీ గార్డ్స్, బ్లీచింగ్ మరియు సున్నం మొదలగునవి సెక్రటరీ మరియు సర్పంచులు కోరిన మేరకు సప్లై చేసినానని, 2020-21,2021-22 సంవత్సరంలలో సప్లై చేసిన వాటికి నేటి వరకు ఎటువంటి చెల్లింపులు జరగబడలేదని, సర్పంచుల పదవీకాలం ముగిసినందున స్పెషల్ ఆఫీసర్ పదవీకాలంలో అయినా చెల్లించ గలరని కోరిన దరఖాస్తును జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్మెంట్ చేయనిది.గలిగ సావిత్రి భర్త లక్ష్మయ్య మాజీ సర్పంచ్ వెంకన్నపాలెం గ్రామపంచాయతీ జూలూరుపాడు మండలం డీ ఎఫ్ ఎమ్ టీ నిధులతో పంచాయతీ అభివృద్ధి పేరుతో మిషన్ భగీరథ పైప్లైన్ డామేజ్, మరియు కనెక్షన్లు గత రెండు సంవత్సరాల క్రితం ధ్వంసం చేయనిది.

అప్పటినుండి ఇప్పటివరకు రిపేరింగ్ చేయలేదు. పలుమాలు గ్రీవెన్సందు కోరగా వివిధ శాఖల వారు తనిఖీ పేరుతో కాలం వెళ్లదీస్తున్నారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకొని మా గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి కలగకుండా సమస్య పరిష్కారానికి కోరిన దరఖాస్తును ఈ ఈ మిషన్ భగీరథకు ఎండార్స్మెంట్ చేశారు. భుక్యా రాంబాబు తండ్రి రామకోటి ఉప్పుసాక గ్రామం బుర్రకపాడు మండలం ప్రతి ఏటా వర్షాకాలంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు నుండి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసినప్పుడు వరద నీళు ద్వారా నా పట్టా భూమి సర్వే నెంబర్ 107 గల భూమి విస్తీర్ణం రెండు ఎకరాల 12 గుంటలు మొత్తం వరదకు గురై పంట నష్టం మరియు నేల మొత్తం ఇసుక మరియు చెత్త చదరంతో కలుషితం అవుతుంది. ఎటువంటి పంటలు వేయకుండా పనికిరాకుండా పోతుంది. నా కుటుంబానికి ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నాము. నేను ఉన్నత చదువు చదివి ప్రయోజనం లేదు. నా ఇబ్బందులు పరిశీలించి నాయందు దయతో నాకు ఉపాధి లేక ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా కోరిన దరఖాస్తును జిల్లా వ్యవసాయ అధికారి కి ఎండార్స్మెంట్ చేయనైనది. ఇతర మండలాల నుంచి వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి నివేదికలు అందజేయాలని తెలిపారు.ముఖ్యమంత్రి ప్రజావాణి కి 38దరఖాస్తులు వచ్చినట్లు దరఖాస్తుదారులకు ఏడు రోజుల్లోగా నోటీసులు జారీ చేసి తదుపరి క్షేత్రస్థాయిలో పరీక్షించి నివేదికలు ఆన్లైన్లో సీఎం కార్యాలయం పంపినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు , డిఆర్ఓ రవీంద్రనాథ్ డి ఆర్ డి ఎ పి డి విద్యాచందన, జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి,19 (ప్రజా జ్యోతి).

"గ్రీవెన్స్ డే" దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకొని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు.

ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 402/35/1/1,లో 33 కుంటలు మిస్సింగ్ సర్వేనెంబరుకు సంబంధించి, తిరుమలాయపాలెం మండలంకు చెందిన మిట్టకోల భద్రయ్య తనకు హస్నాబాద్ రెవెన్యూ పరిధిలో సర్వేనెం.116/ఈ ఎకరం 20 కుంటలు పట్టాల్యాండ్ నుండి అసైన్డ్ ల్యాండ్‌గా నమోదు కాబడినదని సమర్పించిన దరఖాస్తును, తిరుమలాయ పాలెం మండలం బీరోలుకు చెందిన మన్నెపల్లి అశోక్ తనకు బీరోలు రెవెన్యూ పరిధిలో సర్వేనెం.131/ఎ2,




135/ఎ1/2లో గల భూమిని నిషేధిత జాబితాలో నమోదు కావడం జరిగినదని సమర్పించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపారు.

వేంసూరు మండలం మర్లపాడుకు చెందిన గత్తం మౌనిక, దారా కృష్ణవేణి, కట్టా రాజకుమారి, దారా నాగకన్య మర్లపాడు గ్రామం, అంబేద్కర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ సరిగాలేదని, ఎలాంటి పోషకాహారం అందించడం లేదని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. మధిర మండలంకు చెందిన యలగందుల గోపిచంద్ తనకు బ్రెయిన్ ట్యూమర్ వల్ల కండ్లు కనిపించడం లేదని తనకు 30 శాతం సదరన్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగినదని, తనకు ఎటువంటి పింఛను రావడం లేదని తన కండ్లను పరిశీలించి సదరన్ సర్టిఫికేట్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృది అధికారికి సూచించారు. ఖమ్మం నగరం కొత్తగూడెంకు చెందిన వరికుప్పల కృష్ణవేణి తమకు ఖాళీ స్థలం ఉన్నదని, ఆర్థిక స్తోమత లేక ఇంటి నిర్మాణం చేయలేకపోయామని, ఇంటి నిర్మాణం కొరకు మహాలక్ష్మి పథకం క్రింద ఆర్థిక సహాయం అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన నిమిత్తం ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్‌కు సూచించారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామంకు చెందిన పిల్లి భాస్కర్ తనకు పట్టా నెం.198, సర్వేనెం.1856/73లో ఒక ఎకరం మెరక భూమి కలదని, అట్టి భూమి పహణీ కోసం దరఖాస్తు చేయగా తమ నాయనమ్మ పిల్లి శాంతమ్మ పేరుమీద వచ్చినదని, తమ పేరున మార్చి పాస్ బుక్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారు ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంకు చెందిన దొడ్డ శ్రీనివాసరెడ్డి తనకు జూపెడ గ్రామంలో సర్వేనెం.162లో 3 ఎకరముల భూమి కలదని, అట్టి భూమినుండి దారి ఇవ్వడంతో విభేదాలు తలెత్తడం జరుగుచున్నదని అట్టి భూమిని సర్వే చేసి డొంక మార్గం చూపించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. "గ్రీవెన్స్ డే"లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంతు సేవాలాల్ చూపించిన మార్గం మనందరికీ ఆదర్శం : పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి).

శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించా లని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కూసుమంచిలో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని సంత్ సేవాలాలల్ మహరాజు చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. చిన్నతనం నుండే సేవాగుణం అలవర్చుకొని నలుగురికి సహాయపడేవారన్నారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చారని, 10 కోట్ల బంజారా ప్రజలు ఎక్కడ్కైనా ఒకే రకంగా మాట్లాడుకోగలుగుతున్నారన్నారు. తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజరాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారని మంత్రి తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, మానవ హింస, మద్యం, ధూమపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారన్నారు. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని మనిషి మనీషిగా ఎలా ఎదగాలో తెలియచెప్పారన్నారు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలని ఆయన జయంతి, వర్ధంతులను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కార్యాక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, మండల ప్రత్యేక అధికారి కె.శ్రీరామ్, గిరిజన సంక్షేమ శాఖ డి.డి విజయలక్ష్మి,



కుసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయ పాలెం, నేలకొండపల్లి తహశీల్దారు సురేష్, రాంప్రసాద్, రామకృష్ణ, గౌరీ శంకర్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, ఇర్గేషన్ ఇఇ వెంకటేశ్వరరావు, నాయకులు ధరావత్ రాంమూర్తి, తేజావత్ భాస్కర్, జర్పుల బద్రు, నరేష్, భూక్యా సురేష్, బోడా మంగిలాల్, భూక్యా చంద్రు, స్థానిక ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మినారాయణ మద్దినేని సర్ణకుమారి తదితరలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షల వెల్లువ

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి).

రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికవుతున్న సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రను పలువురు ప్రముఖులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో ఎంపీ రవిచంద్రను కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు.ఎంపీ వద్దిరాజును కలిసి శుభాకాంక్షలు చెప్పిన వారిలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య,సన్నిహిత మిత్రులు మధు,జనార్ధన్ రెడ్డి,సుందరశర్మ, పరిటాల వేంకట సత్యనారాయణ,టీ.టీ.బీఆర్ఎస్ పాల్వంచ నాయకులు ఎడవల్లి నవీన్,కాంపెల్లి కనకేష్ పటేల్, భూక్యా చందూనాయక్,చింతా నాగరాజు,రవి తదితరులు ఉన్నారు.అలాగే, బీఆర్ఎస్ ఖమ్మం ప్రముఖులు తోట వీరభద్రం,రుద్రగాని ఉపేందర్, దాసరి చంద్రమౌళి, గుండాల వీరేష్ గౌడ్,గుండు లక్ష్మీ నారాయణ, కృష్ణ,వెంకట్ తదితరులు ఎంపీ రవిచంద్ర కలిసి శుభాకాంక్షలు చెప్పారు.హన్మకొండ తెలుగు బాపిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ జీ.అరుణ్, కార్యదర్శి దేవిడ్, కోశాధికారి టీ.వెూహన్,వీ.అబ్రహం,ఏ.వినయ్,బీ.సురేష్ తదితర ప్రముఖులు ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛాలిచ్చి తమ శుభాకాంక్షలు తెలిపారు.



# సంస్థాన్ నారాయణపురం పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

**ప్రజల నుంచి లంచాలు దండుకుంటున్న కార్యదర్శి**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు అఖిలపక్షాల ఫిర్యాదు**

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ వద్దకు వివిధ పనుల కోసం వెళ్తున్న ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్న కార్యదర్శి నరేష్ పై చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జండగే ను సంస్థాన్ నారాయణపురం గ్రామ అఖిలపక్ష నాయకులు కోరారు. సోమవారం ప్రజావాణి




కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు అఖిలపక్షాలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు చిలువేరు అంజయ్య, సూరపల్లి శివాజీ, తెలంగాణ బిక్షంలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ ప్రజలను పీడిస్తున్నాడని ఆరోపించారు. పెద్ద గ్రామపంచాయతీ ఆయన సంస్థాన్ నారాయణపూర్ లో ప్రజలు వివిధ రకాల పనులపై గ్రామపంచాయతీకి వస్తున్నారని తెలిపారు. ప్రతి పనికి కార్యదర్శి డబ్బులు డిమాండ్ చేసి పేదల నుంచి లంచాల రూపంలో డబ్బులు తీసుకుంటున్నాడని ఆరోపించారు. ఇటీవల ఒక చిన్న హోటల్ నడుపుకుంటున్న పేద వ్యక్తి మన సొంత ఇంటి ధ్రువీకరణ కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ వద్దకు వెళ్లాడన్నారు. అతని వద్ద పంచాయతీ కార్యదర్శి నరేష్ 20 వేల రూపాయల లంచం తీసుకొని ధ్రువీకరణ పత్రం ఇచ్చాడని ఆరోపించారు. ఇలా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అనేకమంది వద్ద కార్యదర్శి డబ్బులు దండుకుంటున్నాడని ఆరోపించారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో చిలువేరు శంకర్ ,చిలువేరు బుగ్గ రాములు, వలిగొండ యాదయ్య, ఉప్పరగొని నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**తప్పుడు కేసులు ఎత్తివేయాలి**

సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ కంఠం భూమిని అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి అనే వ్యక్తి తమపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అఖిలపక్ష నాయకులు కలెక్టర్ ను కోరారు. గ్రామ ప్రజల కోసం తాము పోరాటం చేశామన్నారు. తమపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలన్నారు.

## కోస్గి లో ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19: నారాయణపేట జిల్లా కోస్గికి ఈ నెల 21 వ తేదీన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కోస్గి పర్యటన సందర్భంగా వివిధ అభివృద్ధి పనులు,శంకు స్థాపనలు చేయు సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తో కలిసి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఎలిప్యాడ్, సభా స్థల ప్రాంగణం వద్ద



బరికెడ్స్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్ లింగయ్య, కోస్గి సిఐ సోమ నర్సయ్య,ఎస్ బి సిఐ రామ్ లాల్, ఎసైలు శేఖర్ గౌడ్, రామ్ లాల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బండారు ఉత్సవాలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో సోమవారం బీరప్ప బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని యాదవ్ నగర్ కాలనీలో గల బీరప్ప దేవాలయం నుండి కురువ యాదవ మహిళలు భక్తులు జ్యోతులుమోస్తూ డప్పు మేలాలతో భారీ ఊరేగింపుగా సంత బజార్ బీరప్ప దేవాలయానికి చేరుకున్నారు. ఇక్కడ బీరప్ప దేవాలయం ప్రాంగణంలోని బీరప్ప గుడి వద్ద కురువ యాదవులు వేలాదిగా చేరుకొని బీరప్ప బండారు చల్లుకొని భక్తిపారవశంతో మునిగితేలారు. ప్రతి ఐదు సంవత్సరాలకు



ఒకసారి నిర్వహించే బండారు ఉత్సవాల్లో భాగంగా బీరప్ప బండారు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హాజరై కురువ కులస్తులపై బండారు చల్లి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే బీరప్ప బండారు ఉత్సవాల సందర్భంగా కురువ కులస్తులు తమ పెళ్ళిడు బలబలికులతో పాటు చిన్నారి బాలలకు బండారు చల్లి పట్టం కట్టించి పెళ్లి వేడుకలకు సన్నద్ధం చేస్తారు .దేవుడు కృప కటాక్షలతో వారి జీవితం సుఖసంతోషాలతో సాగుతుందని వారు విస్వసిస్తారు. విశ్వసానికి మారుపేరువైన కురువ కులస్తులు నమ్మే బీరప్ప దేవుడని అలాంటి బీరప్ప 5 సంవత్సరాలకు ఒకసారి జరిగే బండారు ఉత్సవాల సందర్భంగా మఖ్తల్ అభివృద్ధి కోసం బీరప్ప దేవుడిని కోరుకోవాలని సూచించారు. బీరప్ప దీవెనలతో ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు రైతు పొలాలు సస్యశ్యామలం కావాలని వారు ఆకాంక్షించారు. వేడుకలను భక్తిశ్రద్ధలతో సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్ కుమార్ ,కావలి తాయప్ప,బిజెపి నాయకులు కే. సోమశేఖర్ గౌడ్ ,మజ్జిగ సురేష్ ,కుర్వ లింగం,నబిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, ఈశ్వర్ యాదవ్, కురువ సంఘం నాయకులు కచేరి సాయిబన్న, నర్సింహ, కుర్వ లింగం, బాలప్ప ,నాగరాజు , బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# హస్తం వైపు మాజీ మంత్రుల చూపు?

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్ బందెల రాజశేఖర్ ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 19

మాజీ మంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ కాంగ్రెస్ లో చేరుతున్నారన్న వార్త రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి తో ఈటల రాజేందర్ చర్చలు జరుపుతున్న ఫోటో వైరల్ గా మారింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఈటలకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.

ఇందులో భాగంగా బిజెపిని టార్గెట్ చేస్తున్నట్లు అవగతం అవుతుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్, హుజరాబాద్ నియోజకవర్గాల నుండి బరిలో నిలిచి ఈటల ఓడిపోయారు. అప్పటికే తెలంగాణ బిజెపిలో అంతర్గత విభేదాలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. బండి సంజయ్ ఈటల వర్గీయుల మధ్య రాజకీయ వైరం ఉన్న విషయం అందరికీ విధితమే. ఈటల రాజేందర్ గత కొంతకాలంగా బిజెపి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. బిజెపిలోనే కొంతమంది నేతలు పనిగట్టుకుని వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని పలు ఇంటర్వ్యూలలో అసహనాన్ని వ్యక్తం చేశారు. పట్న మహేందర్రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, ఈటల రాజేందర్ ముగ్గురు ఉన్న ఫోటో ఇప్పుడు వైరల్ గా మారడంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతుంది.

**పొన్నం' వద్దకు క్యూ కడుతున్న గంగుల ఫ్యామిలీ**

మాజీ మంత్రి కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా తాజాగ మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు వెళ్లి కలుస్తున్న తీరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయ వర్గాలను కూడా పట్టి కుదిపేస్తున్న ఈ చర్యల వెనక ఆంతర్యం ఏంటన్నదే పజిల్ గా మారింది. నిన్న మొన్నటి వరకు ఎడమొఖం పెడ మొఖంగా వ్యవహరించిన ఆ ఇద్దరు నాయకుల కేంద్రీకృతంగా సాగుతున్న చర్యలపై హాట్ టాపిక్ గా మారింది.

**ముందు బావ.. తర్వాత అన్న**

మంత్రి పొన్నం ప్రభాకర్, గంగుల కమలాకర్ లు ఇద్దరు కూడా ఒకే రోజు జన్మించారు. ఇద్దరి మధ్య కూడా అత్యంత చనువు కూడా ఉంది. రాజకీయాల్లో సీనియర్ అయిన పొన్నం, ఆయన తరువాత పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇచ్చిన గంగుల కమలాకర్ లు ఒకే సారి చట్ట సభలకు ఎన్నికయ్యారు. పొన్నం ప్రభాకర్ లోకసభకు ఎన్నికైతే, గంగుల ఎమ్మెల్యేగా శాసన సభలోకి అడుగు పెట్టారు.ఒక రాజు జన్మించారు. ఇద్దరి మధ్య కూడా అత్యంత చనువు కూడా ఉంది. రాజకీయాల్లో సీనియర్ అయిన పొన్నం, ఆయన తరువాత పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇచ్చిన గంగుల కమలాకర్ లు ఒకే సారి చట్ట సభలకు ఎన్నికయ్యారు. పొన్నం ప్రభాకర్ లోకసభకు ఎన్నికైతే, గంగుల ఎమ్మెల్యేగా శాసన సభలోకి అడుగు పెట్టారు. అయితే వీరిద్దరి మధ్య కూడా చాలా కాలంగా సాన్నిహిత్యం నెలకొని ఉండడంతో ప్రాణ స్నేహితులు అన్న ప్రచారం కరీంనగర్ అంతా వ్యాపించింది. అయితే స్వరాష్ట్ర కల సాకరం అయిన తరువాత జరిగిన పరిణామాల్లో పొన్నం, గంగుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడింది.

కాంగ్రెస్ పార్టీలో ఉన్న పొన్నం ప్రభాకర్ కు పార్టీపై ఉన్న వ్యతిరేకతతో పాటు క్యాడర్ కూడా అనుకూలించకపోవడంతో ఓ సారి ఎంపీగా, ఓ సారి ఎమ్మెల్యేగా ఓటమి చవి చూడాల్సి వచ్చింది. ఆ తరువాత నెలకొన్న రాజకీయ పరిణామాలు కాస్తా పొన్నం, గంగుల మధ్య అంతరాన్ని ఏర్పర్చాయి. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం కూడా తీవ్ర స్థాయిలోనే సాగగా, వ్యక్తిగతమైన విమర్శలు కూడా చేసుకున్నారు. అయితే కరీంనగర్ రాజకీయాలకు దూరంగా ఉంచేందుకు వ్యూహాత్మకంగా ఎత్తులు పై ఎత్తులు వేశారని, ఇందుల గంగుల హస్తం కూడా ఉందని పొన్నం ప్రభాకర్ వర్గం బలంగా విశ్వసించింది. ఈ నేపథ్యంలో ప్రభాకర్ హుస్నాబాద్ అసెంబ్లీ స్థానాన్ని ఎంచుకోవడం అక్కడి నుండి గెలిచి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతామని చాలామంది బీఆర్ఎస్ నాయకులు పొన్నం ప్రభాకర్ ను సంప్రదించినా కూడా ఆయన ఆచూతూచి వ్యవహరిస్తున్నారు. ఆరోపణలు లేని నాయకులను మాత్రమే పార్టీలో చేర్చుకునేందుకు ప్రాధాన్యత ఇస్తుండడంతో గంగుల అనుచరుల్లో కొంతమంది అయోమయమైన పరిస్థితికి చేరుకున్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో కూడా పొన్నం ప్రభాకర్ ను కలిసేందుకు గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులు ప్రాధాన్యత ఇస్తుండడమే చర్చనీయాంశంగా మారింది. రెండు రోజుల క్రితం గంగుల బావ, గ్రానైట్ ప్యాక్టరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ వెళ్లి కలిసిన సంగతి తెలిసిందే. తాజాగా గంగుల కమలాకర్ అన్న గంగుల సుధాకర్ కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ను వెళ్లి కలవడం ప్రాధాన్యత సంతరించుకున్నట్టయింది. ఇంతకాలం పొన్నం ప్రభాకర్ అంటేనే అంటీముట్టనట్టుగా వ్యవహరించిన గంగుల కుటుంబం ఈ రోజు అకస్మాత్తుగా ఆయన్ని కలిసి అభినందనలు తెలుపుతున్న తీరు సంచలనంగా మారింది. వ్యాపార పరంగా పొన్నం ప్రభాకర్ ను కలుస్తున్నారే తప్ప మరోటి లేదన్న వాదనలు తీసుకొస్తున్నప్పటికీ ఇంతకాలం ఆయన వైపు కన్నెత్తి చూడలేదు కదా ఈ రోజు ఎందుకు కలుస్తున్నారన్నదే అంతుచిక్కడం లేదని అంటున్నాయి కాంగ్రెస్ పార్టీ వర్గాలు. అయితే గంగుల సుధాకర్ గతంలోనే మంత్రి పొన్నం కలిశారని... తాజాగా ఈ ఫోటో వైరల్ అవుతుండడం గమనార్హం.

# భక్తులకు పొంచి ఉన్న ప్రమాదం

**సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రధాన రాహదారి పై ఇసుక లారీలతో దెబ్బతిన్న రోడ్లు**

**కరీంనగర్- మంథని- కాటారం ప్రధాన రహదారిపై జాతరకు పోతున్న భక్తులు ఇసుక లారీలతో తీవ్ర ఇబ్బందులు**

**జాతర ముగిసే వరకు ఇసుక లారీలను బందు చేయాలని అధికారులను కోరుతున్న భక్తులు**

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్ బందెల రాజశేఖర్ ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 18

ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు ప్రమాదం పొంచి ఉంది. కరీంనగర్, వరంగల్ అటువైపు మంచిర్యాల్ మీదుగా భూపాలపల్లి నుండి వెళ్లాల్సిన వాహనాలకు సంబంధించి ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది. అందుకుగాను మహదేవపూర్, కాటారం మీదుగా భూపాలపల్లి నుండి మేడారం పోయే రోడ్డు తో పాటు కరీంనగర్ నుండి మంథని మీదుగా కాటారం నుండి వచ్చే రోడ్డు వరంగల్ నుండి భూపాలపల్లి మీదుగా మేడారం సైడు వెళ్లే రోడ్లు గత కొంతకాలంగ ఇసుక లారీల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయి. దీనివల్ల మేడారం జాతరకు వెళ్లే భక్తులకు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం తో పాటు ఇబ్బందులు కూడా తలెత్తే అవకాశాలు ఉన్నాయి. దీంతో గత పది రోజులుగా మేడారం జాతరకు వెళుతున్న ప్రయాణికులు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆసియా ఖండంలోనే రెండో జాతరగా కొలుస్తున్న మన సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రయనిస్తున్న భక్తులు ప్రధాన రాహదారిల పై ఇసుక లారీలతో ప్రమాదం పొంచి ఉంది.కరీంనగర్- మంథని- కాటారం ప్రధాన రహదారి పై అధిక సంఖ్యలో భక్తులు ప్రైవేటు వాహనాలలో ఆర్టీసీ బస్సులలో సొంత వాహనాలలో కుటుంబ సభ్యులతో కలిసి సమ్మక్క- సారలమ్మ జాతరకు పోతున్న



భక్తులకు ఇసుక లారీలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నమని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలు ప్రధాన రహదారిపై వందలలో రావడంతో కరీంనగర్ మీదుగా మంథని నుండి కాటారం వరకు అటు మహారాష్ట్ర నుండి కాగజ్ నగర్, బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల్ నుండి మంథని కి వచ్చి కాటారం నుంచే మేడారం జాతరకు పోవాలి, ఇలా వందల కిలోమీటర్ల దూరం నుంచి ప్రైవేట్ వాహనంలో ప్రయాణిస్తున్న భక్తులు కాటారం మంథని కరీంనగర్ ప్రధాన రహదారిపై రోజు రాత్రి తేడా లేకుండా వందల ఇసుక లారీలు రోడ్డుపై ప్రయాణిస్తుండడంతో జాతరకు పోయే భక్తులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నామని తెలుపుతున్నారు. లారీల నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తున్నారని, దీంతో రోడ్డుపై జాతరకు పోతున్న ప్రైవేటు వాహనాల సంఖ్య ఆర్టిసి బస్సుల సంఖ్య పెరిగిందని, ఏదైనా ప్రమాద ఘటన జరగక ముందే. జాతర ముగిసే వరకు ఇసుక లారీలను బందు చేయాలని భక్తులు, ప్రజలు పోలీసులను అధికారులను కోరుతున్నారు.

## 21 న కోస్గికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి19: ఈనెల 21 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కోస్గి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు గల కాలేజీ గ్రౌండ్ స్థలాన్ని పరిశీలించారు.అదే స్థలంలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేయనున్నారని అందుకు అవసరమైన శిలా ఫలకాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అక్కడే స్టాల్స్ ఏర్పాటు పై డి ఆర్ డి ఏ అధికారులకు



కలెక్టర్ పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల అనంతరం మహిళా స్వశక్తి సంఘాలతో నిర్వహించే సమావేశానికి అనువైన వేదికను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటు పాట్లు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం కోస్గి తహసిల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రోటోకాల్ పై రెవెన్యూ,ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రోటోకాల్ విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా క్షుణ్ణంగా పరిశీలించి శిలా ఫలకాలను ప్రాధాన్యత క్రమంలో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శిలాఫలకాలపై ఒకే రకమైన ఫా%శీ%డ్స్ (అక్షరాలు) ఉండేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు కేవలం ఒకేరోజు సమయం ఉన్నందున మైదానంలో వేదిక, శిలాఫలకాలు, స్టాల్స్ పనులను వేగంగా చేయాలని సూచించారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి:మద్దూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి19: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 21 న కొడంగల్ నియోజక వర్గంలో పర్యటనను విజయవంతం చేయాలని జడ్పీటిసి రఘుపతి రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సిములు కోరారు.సోమవారం రోజు మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో చేపట్టబోయ వివిధ అభివృద్ధి పనులను ఆయన



ప్రారంభిస్తారని తెలిపారు. కోస్గి లో జరిగే సమావేశంలో ఆయన పాల్గొంటారని తెలిపారు.వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

– నారాయణపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ వనజమ్మ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతాయని జడ్పీ చైర్ పర్సన్ వనజమ్మ అన్నారు. సోమవారం



నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని సామాన్ పల్లి గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో 270 మీటర్ల డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలకు నిధులు మంజూరు చేసి దశలవారీగా గ్రామంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, పంచాయతీ కార్యదర్శి జగన్మోహన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.కుర్మయ్య యాదవ్,కే.రాజు గౌడ్ శ్రీనివాస్ యాదవ్,వై.తిప్పన,రాములు మెట్ల చెన్నప్ప,వెంకటేష్, ఆంజనేయులు,కురుమయ్య, గేర్ల నారాయణ,కొండప్ప మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ స్ఫూర్తితో ధర్మ రక్షణకు యువత నడుంబించాలి:ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని హిందు ధర్మ పరిరక్షణకోసం యువత నడుంబిగించాలని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. బజరంగ్దళ్ ఆధ్వర్యంలో సోమవారం చత్రపతి



శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన చత్రపతి శివాజీ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ సైన్యం వలె ప్రతి యువకుడు కూడా దేశం కోసం ధర్మం కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. చత్రపతి శివాజీ ఏ వర్గానికి సంబంధించిన వ్యక్తి కాదని వర్గాలకు రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువు వేడుకల్లో పాల్గొనాలని అన్నారు. గుండె ల్లో హిందుత్వం నిండి ఉండాలని నేటి యువతకు చత్రపతి శివాజీ, స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రదాతలని అన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ నాయకులు రమేష్ ,దంతనూరు శ్రీనివాసులు,మల్లికార్జున్,వాకిటి భీమేష్ ,కాంగ్రెస్ నాయకులు జి.నీలప్ప ముదిరాజ్ , ఎం.శ్రీనివాసులు,భీమేష్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను సన్మానించిన నర్వ మండల నాయకులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): జూనియర్ కళాశాల లేక తమ ప్రాంత విద్యార్థులు పడుతున్న



ఇబ్బందులను మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గుర్తించి అసెంబ్లీలో ప్రస్తావించి నర్వ మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేసినందుకుగాను నర్వ మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం రోజు మక్తల్ పట్టణంలోని ప్రజా భవన్ లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మాజీ సింగల్ విండో అధ్యక్షులు టిపిసిసి ఎలక్షన్ క్యాంపెనర్ కో కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు పలువురు ఎమ్మెల్యేలు కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో పాటు జూనియర్ కళాశాల మంజూరుకు విద్యారంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానించారు . ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ నాయకులు లక్ష్మా రెడ్డి, బలరాం గౌడ్ ,మల్లేష్ ,అజిత్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967